وَمَا لِيَ لَآ أَعْبُدُ ٱلَّذِي فَطَرَنِي وَإِلَيْهِ تُرْجَعُونَ ٢٢

22. [*]''మరియు నన్ను సృష్టించిన ఆయనను నేనెందుకు ఆరాధించకూడదూ? మరియు మీరంతా ఆయన వైపునకే మరలింప బడతారు.

ءَأَتَّخِذُ مِن دُونِهِۦٓ ءَالِهَةً إِن يُرِدْنِ ٱلرَّحْمَٰنُ بِضُرٍّ لَّا تُغْنِ عَنِّي شَفَٰعَتُهُمْ شَيْـًٔا وَلَا يُنقِذُونِ ٢٣

23. ''ఏమీ? ఆయనను వదలి నేను ఇతరులను ఆరాధ్యదైవాలుగా చేసుకోవాలా? ఒకవేళ ఆ కరుణామయుడు నాకు హాని చేయదలచుకుంటే, వారి సిఫారసు నాకు ఏ మాత్రం ఉపయోగపడదు మరియు వారు నన్ను కాపాడనూ లేరు.

إِنِّيٓ إِذًا لَّفِي ضَلَٰلٍ مُّبِينٍ ٢٤

24. ''అలా చేస్తే నిశ్చయంగా, నేను స్పష్టమైన మార్గభ్రష్టత్వంలో పడిపోయిన వాడిని అవుతాను.

إِنِّيٓ ءَامَنتُ بِرَبِّكُمْ فَٱسْمَعُونِ ٢٥

25. ''నిశ్చయంగా నేను మీప్రభువును విశ్వ సిస్తున్నాను, కావున మీరు నామాట వినండి!''

قِيلَ ٱدْخُلِ ٱلْجَنَّةَ ۖ قَالَ يَٰلَيْتَ قَوْمِي يَعْلَمُونَ ٢٦

26. (అతనిని వారు చంపిన తరువాత అతనితో) ఇలా అనబడింది: "నీవు స్వర్గంలో ప్రవేశించు.'' అతడు ఇలా అన్నాడు: "అయ్యో! నా జాతి వారికి ఈ విషయం తెలిస్తే ఎంత బాగుండేది!

بِمَا غَفَرَ لِي رَبِّي وَجَعَلَنِي مِنَ ٱلْمُكْرَمِينَ ٢٧

27. ''నా ప్రభువు నన్ను క్షమించాడు మరియు నన్ను గౌరవనీయులలోకి ప్రవేశింపజేశాడు!''అనేది.

وَمَآ أَنزَلْنَا عَلَىٰ قَوْمِهِۦ مِنۢ بَعْدِهِۦ مِن جُندٍ مِّنَ ٱلسَّمَآءِ وَمَا كُنَّا مُنزِلِينَ ٢٨

28. (*) మరియు ఆ తరువాత అతని జాతివారి మీదకు, మేము ఆకాశం నుండి ఏ సైన్యాన్నీ పంపలేదు. అసలు మాకు సైన్యాన్ని పంపే అవసరమే ఉండదు!

إِن كَانَتْ إِلَّا صَيْحَةً وَٰحِدَةً فَإِذَا هُمْ خَٰمِدُونَ ٢٩

29. అది కేవలం ఒక పెద్ద ధ్వని [12] మాత్రమే! అంతే! వారంతా (ఒకే సారి) అంతంచేయబడతారు.

---

12 . 'సయ్'హతున్: ధ్వని, అరుపు, గర్జన లేక శబ్దం. ఇంకా చూడండి, **36:49, 53, 38:15.**

30. ఆ దాసుల గతి ఎంత శోచనీయమయినది! వారి వద్దకు ఏ సందేశహరుడు వచ్చినా, వారు అతనిని ఎగతాళి చేయకుండా ఉండలేదు.

يٰحَسْرَةً عَلَى الْعِبَادِ ۚ مَا يَأْتِيهِم مِّن رَّسُولٍ
إِلَّا كَانُوا بِهِ يَسْتَهْزِءُونَ ﴿٣٠﴾

31. ఏమీ? వారు చూడలేదా (వారికి తెలియదా)? వారికి ముందు మేము ఎన్నో తరాలను నాశనంచేశామని? నిశ్చయంగా, వారు (వారి పూర్వికులు) ఎన్నటికీ వారి వద్దకు తిరిగిరాలేదు.

أَلَمْ يَرَوْا كَمْ أَهْلَكْنَا قَبْلَهُم مِّنَ الْقُرُونِ أَنَّهُمْ
إِلَيْهِمْ لَا يَرْجِعُونَ ﴿٣١﴾

32. కాని వారందరినీ కలిపి ఒకే సారి, మాముందు హాజరుపరచడం జరుగుతుంది.

وَإِن كُلٌّ لَّمَّا جَمِيعٌ لَّدَيْنَا مُحْضَرُونَ ﴿٣٢﴾

33. మరియు వారి కొరకు సూచనగా జీవంలేని ఈ భూమియే ఉంది. మేము దీనికి ప్రాణంపోసి, దీని నుండి ధాన్యం తీస్తాము, దాన్ని వారు తింటారు.

وَآيَةٌ لَّهُمُ الْأَرْضُ الْمَيْتَةُ أَحْيَيْنَاهَا وَأَخْرَجْنَا
مِنْهَا حَبًّا فَمِنْهُ يَأْكُلُونَ ﴿٣٣﴾

34. మేము దీనిలో ఖర్జూరపు మరియు ద్రాక్ష వనాలను పెంచాము మరియు వాటిలో ఊటలను ప్రవహింపజేశాము.

وَجَعَلْنَا فِيهَا جَنَّاتٍ مِّن نَّخِيلٍ وَأَعْنَابٍ وَفَجَّرْنَا
فِيهَا مِنَ الْعُيُونِ ﴿٣٤﴾

35. వారు దీని ఫలాలను తినటానికి; మరియు ఇదంతా వారి చేతులు చేసింది కాదు. అయినా వారు కృతజ్ఞతలు తెలుపరా?

لِيَأْكُلُوا مِن ثَمَرِهِ وَمَا عَمِلَتْهُ أَيْدِيهِمْ ۖ
أَفَلَا يَشْكُرُونَ ﴿٣٥﴾

36. భూమినుండి ఉత్పత్తి అయ్యే అన్ని వస్తువులలో, జీవులలో మరియు స్వయాన వారిలో (మానవులలో) ఇంకా వారికి తెలియని వాటిలోనూ (ఆడ మగ) జతలను సృష్టించిన ఆయన (అల్లాహ్) లోపాలకు అతీతుడు.[13]

سُبْحَانَ الَّذِي خَلَقَ الْأَزْوَاجَ كُلَّهَا مِمَّا تُنبِتُ الْأَرْضُ
وَمِنْ أَنفُسِهِمْ وَمِمَّا لَا يَعْلَمُونَ ﴿٣٦﴾

---

13. సృష్టిలోనున్న ప్రతి వస్తువు జతలలో ఉన్నది. అవి జీవులు కానీ, నిర్జీవులు కానీ. జీవరాసులలో మరియు వృక్షరాసులలో ఆడ మగ; చీకటి వెలుగులు, చలి వేడి, విద్యుచ్ఛక్తి మరియు అయస్కాంతాలలో ఉన్న ఆకర్షణా (+) మరియు వికర్షణా ( ) శక్తులు, మొదలైనవి. కేవలం అల్లాహ్ (సు.తా.) మాత్రమే ఏకైకుడు.

وَاٰيَةٌ لَّهُمُ الَّيْلُ ۖۚ نَسْلَخُ مِنْهُ النَّهَارَ فَاِذَا هُمْ مُّظْلِمُوْنَ ﴿٣٧﴾

37. మరియు వారికొరకు మా సూచనలలో రాత్రి ఒకటి; మేము దానిపై నుండి పగటిని (వెలుగును) తొలగించినప్పుడు, వారిని చీకటి ఆవరించుకుంటుంది.

وَالشَّمْسُ تَجْرِيْ لِمُسْتَقَرٍّ لَّهَا ۭ ذٰلِكَ تَقْدِيْرُ الْعَزِيْزِ الْعَلِيْمِ ﴿٣٨﴾ۭ

38. మరియు సూర్యుడు తన నిర్ణీత పరిధిలో, నిర్ణీత కాలంలో పయనిస్తూ ఉంటాడు. ఇది ఆ సర్వశక్తిమంతుని, సర్వజ్ఞుని నియమావళి.

وَالْقَمَرَ قَدَّرْنٰهُ مَنَازِلَ حَتّٰى عَادَ كَالْعُرْجُوْنِ الْقَدِيْمِ ﴿٣٩﴾

39. మరియు చంద్రుని కొరకు మేము దశలను నియమించాము, చివరకు అతడు ఎండిన ఖర్జూరపు మట్టవలే అయిపోతాడు.

لَا الشَّمْسُ يَنْۢبَغِيْ لَهَآ اَنْ تُدْرِكَ الْقَمَرَ وَلَا الَّيْلُ سَابِقُ النَّهَارِ ۭ وَكُلٌّ فِيْ فَلَكٍ يَّسْبَحُوْنَ ﴿٤٠﴾

40. చంద్రుణ్ణి అందుకోవటం సూర్యుడి తరంకాదు. మరియు రాత్రి పగటిని అధిగమించజాలదు. మరియు అవన్నీ తమతమ కక్ష్యలలో సంచరిస్తూ ఉంటాయి.

وَاٰيَةٌ لَّهُمْ اَنَّا حَمَلْنَا ذُرِّيَّتَهُمْ فِي الْفُلْكِ الْمَشْحُوْنِ ﴿٤١﴾ۙ

41. వారికి మరొక సూచన ఏమిటంటే, నిశ్చయంగా మేము వారి సంతతిని (నూ'హ్ యొక్క) నిండు నావలోనికి ఎక్కించాము.

وَخَلَقْنَا لَهُمْ مِّنْ مِّثْلِهٖ مَا يَرْكَبُوْنَ ﴿٤٢﴾

42. మరియు మేము వారు ఎక్కి ప్రయాణం చేయటానికి, ఇటువంటి వాటిని ఎన్నో సృష్టించాము.[14]

وَاِنْ نَّشَاْ نُغْرِقْهُمْ فَلَا صَرِيْخَ لَهُمْ وَلَا هُمْ يُنْقَذُوْنَ ﴿٤٣﴾ۙ

43. మరియు మేము కోరినట్లయితే, వారిని ముంచివేసే వారము; అప్పుడు వారి కేకలు వినేవాడెవడూ ఉండడు మరియు వారు రక్షింపబడనూలేరు -

اِلَّا رَحْمَةً مِّنَّا وَمَتَاعًا اِلٰى حِيْنٍ ﴿٤٤﴾

44. మేము కరుణిస్తే తప్ప! మరియు మేము కొంతకాలం వరకు వారికి వ్యవధినిస్తే తప్ప!

---

14. చూడండి, **16:8**.

45. మరియు వారితో: "మీరు, మీ ముందున్న దానికీ (ఇహలోక శిక్షకూ) మరియు మీ వెనుక రానున్న దానికీ (పరలోక శిక్షకూ) భీతిపరులై ఉండండి,[15] బహుశా మీరు కరుణింపబడవచ్చు!" అని అన్నప్పుడు, (వారు లక్ష్యంచేయటం లేదు).

وَإِذَا قِيلَ لَهُمُ اتَّقُوا مَا بَيْنَ أَيْدِيكُمْ وَمَا خَلْفَكُمْ لَعَلَّكُمْ تُرْحَمُونَ ﴿٤٥﴾

46. మరియు వారి ప్రభువు సూచనలలో నుండి, వారి వద్దకు ఏ సూచన వచ్చినా, వారు దానినుండి ముఖం త్రిప్పుకోకుండా ఉండలేదు.

وَمَا تَأْتِيهِم مِّنْ آيَةٍ مِّنْ آيَاتِ رَبِّهِمْ إِلَّا كَانُوا عَنْهَا مُعْرِضِينَ ﴿٤٦﴾

47. మరియు వారితో: "అల్లాహ్ మీకు ప్రసాదించిన జీవనోపాధి నుండి ఖర్చు చేయండి." అని అన్నప్పుడు, సత్య తిరస్కారులు విశ్వాసులతో అంటారు: "ఏమీ? అల్లాహ్ కోరితే, తానే తినిపించగల వారికి, మేము తినిపించాలా? మీరు స్పష్టమైన మార్గ భ్రష్టత్వంలో పడిఉన్నారు."

وَإِذَا قِيلَ لَهُمْ أَنفِقُوا مِمَّا رَزَقَكُمُ اللَّهُ قَالَ الَّذِينَ كَفَرُوا لِلَّذِينَ آمَنُوا أَنُطْعِمُ مَن لَّوْ يَشَاءُ اللَّهُ أَطْعَمَهُ إِنْ أَنتُمْ إِلَّا فِي ضَلَالٍ مُّبِينٍ ﴿٤٧﴾

48. వారు ఇంకా ఇలా అంటారు: "మీరు సత్యవంతులే అయితే, ఆ వాగ్దానం (పునరుత్థానం) ఎప్పుడు పూర్తికానున్నది?"

وَيَقُولُونَ مَتَىٰ هَٰذَا الْوَعْدُ إِن كُنتُمْ صَادِقِينَ ﴿٤٨﴾

49. వారు నిరీక్షిస్తున్నది కేవలం ఒక పెద్ద ధ్వని[16] కొరకే. మరియు వారు వాదులాడు కుంటూ ఉండగానే, అది వారిని చిక్కించు కుంటుంది.

مَا يَنظُرُونَ إِلَّا صَيْحَةً وَاحِدَةً تَأْخُذُهُمْ وَهُمْ يَخِصِّمُونَ ﴿٤٩﴾

50. వారు ఏ విధమైన వీలునామా కూడా వ్రాయలేరు మరియు తమ కుటుంబంవారి వద్దకు కూడా తిరిగి పోలేరు.

فَلَا يَسْتَطِيعُونَ تَوْصِيَةً وَلَا إِلَىٰ أَهْلِهِمْ يَرْجِعُونَ ﴿٥٠﴾

---

15. మా బైన అయ్‌దీకుమ్ వ మా 'ఖల్‌ఫకుమ్: పైన ఇచ్చిన తాత్పర్యం నోబుల్ ఖుర్ఆన్‌ను అనుసరించి ఉంది. ము'హమ్మద్ జూనాగఢీ గారి తాత్పర్యం ఇలా ఉంది: 'మీ వెనుకా ముందు సంభవించే పాపాల నుండి కాపాడుకోండి.'

16. అంటే అకస్మాత్తుగా ఊదబడే పునరుత్థానదినపు బాకా (కొమ్ము) ధ్వని, అరుపు, గర్జన లేక శబ్దం. దీనిని మొదటిబాకా లేక నఫ్'ఖతుల్ ఫజ'అ అంటారు. దీని తరువాత రెండవబాకా ఊదబడుతుంది. దానిని నఫ్'ఖతు'స్స'అఖ్, అంటారు. అప్పుడు అల్లాహ్ (సు.తా.) తప్ప సర్వజీవరాసులు మరణిస్తారు. ఇంకా చూడండి, **36:29, 53; 38:15**.

51. మరియు (మరొకసారి) బాకా ఊదబడి నప్పుడు వారంతాగోరీలనుండి(లేచి)తమప్రభువు వైపునకు వేగంగా పరిగెత్తుకుంటూ వస్తారు.[17]

وَنُفِخَ فِي الصُّورِ فَإِذَا هُم مِّنَ الْأَجْدَاثِ إِلَىٰ رَبِّهِمْ يَنسِلُونَ ٥١

52. వారంటారు: "అయ్యో మా దౌర్భాగ్యం! మమ్మల్ని మా పడకలనుండి లేపి ఎవరు నిలబెట్టారు?" (వారితో అనబడుతుంది): "ఇదే ఆ కరుణామయుడు చేసిన వాగ్దానం. మరియు అతని సందేశహరులు సత్యమే పలికారు!"

قَالُوا يَا وَيْلَنَا مَن بَعَثَنَا مِن مَّرْقَدِنَا ۜ ۗ هَٰذَا مَا وَعَدَ الرَّحْمَٰنُ وَصَدَقَ الْمُرْسَلُونَ ٥٢

53. అది కేవలం ఒక పెద్ద ధ్వని[18] మాత్రమే అయి ఉంటుంది! వెంటనే వారంతా మాముందు హాజరుచేయబడతారు!

إِن كَانَتْ إِلَّا صَيْحَةً وَاحِدَةً فَإِذَا هُمْ جَمِيعٌ لَّدَيْنَا مُحْضَرُونَ ٥٣

54. ఆ రోజు ఎవ్వరికీ ఎలాంటి అన్యాయం జరుగదు. మరియు మీ కర్మలకు తగినది తప్ప, మరే ప్రతిఫలమివ్వబడదు.

فَالْيَوْمَ لَا تُظْلَمُ نَفْسٌ شَيْئًا وَلَا تُجْزَوْنَ إِلَّا مَا كُنتُمْ تَعْمَلُونَ ٥٤

55. నిశ్చయంగా, ఆ రోజు స్వర్గవాసులు, సుఖసంతోషాలలో నిమగ్నులై ఉంటారు.

إِنَّ أَصْحَابَ الْجَنَّةِ الْيَوْمَ فِي شُغُلٍ فَاكِهُونَ ٥٥

56. వారు మరియు వారి సహవాసులు (అ'జ్వాజ్), చల్లని నీడలలో, ఆనుడు ఆసనాలమీద హాయిగా కూర్చొనిఉంటారు.[19]

هُمْ وَأَزْوَاجُهُمْ فِي ظِلَالٍ عَلَى الْأَرَائِكِ مُتَّكِئُونَ ٥٦

57. అందులో వారికి ఫలాలు మరియు వారు కోరేవన్నీ ఉంటాయి.

لَهُمْ فِيهَا فَاكِهَةٌ وَلَهُم مَّا يَدَّعُونَ ٥٧

58. "మీకు శాంతి కలుగుగాక (సలాం)!" అనే పలుకులు అపార కరుణాప్రదాత అయిన ప్రభువు తరఫునుండి వస్తాయి.[20]

سَلَامٌ قَوْلًا مِّن رَّبٍّ رَّحِيمٍ ٥٨

---

17. కొందరు వ్యాఖ్యాతలు దీనిని రెండవ బాకా అని, మరికొందరు దీనిని మూడవ బాకా అంటే నఫ్'ఖతుల్ బ'అసి' వన్నుషూర్ అని, అంటారు. ఇది ఊదబడగానే గోరీలలోని వారంతా లేచి వస్తారు. (ఇబ్నె-కసీ'ర్).

18 . ఇది పునరుత్థాన దినమున ఇస్రాఫీల్ ('అ.స.) ఊదే బాకా ధ్వని.

19. చూడండి, 4:57, 18:31 మరియు 55:54.

20. చూడండి, 5:16.

59. ఇంకా (ఇలా అనబడుతుంది): "ఓ అపరాధులారా! ఈ నాడు మీరు వేరయిపొండి.[21] **(1/8)**

وَامْتَازُوا الْيَوْمَ أَيُّهَا الْمُجْرِمُونَ ۝٥٩

60. * "ఓ ఆదమ్ సంతతి వారలారా: 'షైతానును ఆరాధించకండి.' అని నేను మిమ్మల్ని ఆదేశించలేదా? నిశ్చయంగా, అతడు మీకు బహిరంగశత్రువు![22]

أَلَمْ أَعْهَدْ إِلَيْكُمْ يَا بَنِي آدَمَ أَنْ لَا تَعْبُدُوا الشَّيْطَانَ ۖ إِنَّهُ لَكُمْ عَدُوٌّ مُبِينٌ ۝٦٠

61. "మరియు మీరు నన్నే ఆరాధించండి. ఇదే ఋజుమార్గమని.

وَأَنِ اعْبُدُونِي ۚ هَٰذَا صِرَاطٌ مُسْتَقِيمٌ ۝٦١

62. "మరియువాస్తవానికి వాడు(షైతాన్) మీలో పెద్దసమూహాన్ని దారి తప్పించాడు. ఏమీ? మీకు తెలివి లేక పోయిందా?

وَلَقَدْ أَضَلَّ مِنْكُمْ جِبِلًّا كَثِيرًا ۖ أَفَلَمْ تَكُونُوا تَعْقِلُونَ ۝٦٢

63. "మీకు వాగ్దానం చేయబడిన ఆ నరకం ఇదే!

هَٰذِهِ جَهَنَّمُ الَّتِي كُنْتُمْ تُوعَدُونَ ۝٦٣

64. "మీరు సత్యాన్ని తిరస్కరిస్తూ ఉన్నందుకు, ఈ రోజు దీనిలో ప్రవేశించండి (కాలండి)."

اصْلَوْهَا الْيَوْمَ بِمَا كُنْتُمْ تَكْفُرُونَ ۝٦٤

65. ఆ రోజు మేము వారి నోళ్ళమీద ముద్రవేస్తాము.[23] మరియు వారేమి అర్జించారో వారిచేతులు మాతో చెబుతాయి మరియు వారికాళ్ళు మాముందు సాక్ష్యమిస్తాయి.

الْيَوْمَ نَخْتِمُ عَلَىٰ أَفْوَاهِهِمْ وَتُكَلِّمُنَا أَيْدِيهِمْ وَتَشْهَدُ أَرْجُلُهُمْ بِمَا كَانُوا يَكْسِبُونَ ۝٦٥

66. మరియు మేము కోరినట్లయితే, వారి దృష్టిని నిర్మూలించేవారము, అప్పుడు వారు దారికొరకు పెనుగులాడే వారు, కాని వారు ఎలా చూడగలిగే వారు? [24]

وَلَوْ نَشَاءُ لَطَمَسْنَا عَلَىٰ أَعْيُنِهِمْ فَاسْتَبَقُوا الصِّرَاطَ فَأَنَّىٰ يُبْصِرُونَ ۝٦٦

---

21. చూడండి, **30:14, 43**.
22. చూడండి, **19:44**.
23. ఎందుకంటే మొదట వారు తాము చేసిన షిర్కును తిరస్కరిస్తారు. చూడండి, **6:23**.
24. చూడండి, **2:20**.

وَلَوْ نَشَآءُ لَمَسَخْنَٰهُمْ عَلَىٰ مَكَانَتِهِمْ فَمَا ٱسْتَطَٰعُوا۟ مُضِيًّا وَلَا يَرْجِعُونَ ٦٧

67. మరియు మేము కోరినట్లయితే, వారిని వారి స్థానంలోనే రూపాన్ని మార్చి ఉంచేవారం, అప్పుడు వారు ముందుకూ పోలేరు మరియు వెనుకకూ మరలలేరు.

وَمَن نُّعَمِّرْهُ نُنَكِّسْهُ فِى ٱلْخَلْقِ ۖ أَفَلَا يَعْقِلُونَ ٦٨

68. మరియు మేము ఎవరికి దీర్ఘాయువు నొసంగుతామో, అతని శారీరకరూపాన్ని మార్చుతాము.ఏమీ? వారు ఇది కూడా గ్రహించలేరా?[25]

وَمَا عَلَّمْنَٰهُ ٱلشِّعْرَ وَمَا يَنۢبَغِى لَهُۥٓ ۚ إِنْ هُوَ إِلَّا ذِكْرٌ وَقُرْءَانٌ مُّبِينٌ ٦٩

69. మరియు మేము అతనికి (ముహమ్మద్‌కు) కవిత్వం నేర్పలేదు.[26] మరియు అది అతనికి శోభించదు కూడా! ఇది కేవలం ఒక హితోపదేశం మరియు స్పష్టమైన పఠన గ్రంథం (ఖుర్ఆన్) మాత్రమే.[27]

لِّيُنذِرَ مَن كَانَ حَيًّا وَيَحِقَّ ٱلْقَوْلُ عَلَى ٱلْكَٰفِرِينَ ٧٠

70. బ్రతికివున్న ప్రతివానికి హెచ్చరిక చేయటానికి మరియు సత్యతిరస్కారుల ఎడల మా ఆదేశాన్ని నిరూపించటానికి!

أَوَلَمْ يَرَوْا۟ أَنَّا خَلَقْنَا لَهُم مِّمَّا عَمِلَتْ أَيْدِينَآ أَنْعَٰمًا فَهُمْ لَهَا مَٰلِكُونَ ٧١

71. ఏమి వారికి తెలియదా? నిశ్చయంగా మేము వారికొరకు మా చేతులతో పశువులను సృష్టించి, తరువాత వాటిపై వారికి యాజమాన్యం ఇచ్చామని?

وَذَلَّلْنَٰهَا لَهُمْ فَمِنْهَا رَكُوبُهُمْ وَمِنْهَا يَأْكُلُونَ ٧٢

72. మరియు వాటిని, వారికి స్వాధీన పరిచాము. కావున వాటిలో కొన్నిటిపై వారు స్వారీచేస్తారు, మరి కొన్నిటిని (వాటి మాంసాన్ని) వారు తింటారు.

---

25. చూడండి, **4:28**.

26. మక్కా ముష్రికులు దైవప్రవక్త ('స'అస)ను వివిధ ఆరోపణలతో పీడించేవారు. వాటిలో ఒకటి ఇతను ('స'అస) కవిత్వం చెబుతున్నాడని. దానికి అల్లాహ్ (సు.తా.) ఇక్కడ జవాబిస్తున్నాడు: ఒకవేళ ఇది కవిత్వం అయితే మీరు దీనివంటి ఒక్క సూరహ్‌నైనా రచించి తీసుకురండని. కాని దానిని ఎవ్వరూ ఈ రోజు వరకు పూర్తిచేయలేక పోయారు. ఇంకా చూడండి, **26:224-226**.

27. చూడండి, **15:1**.

وَلَهُمْ فِيهَا مَنَافِعُ وَمَشَارِبُ ۖ أَفَلَا يَشْكُرُونَ ﴿٧٣﴾

73. మరియు వాటిలో వారికి ఎన్నో ప్రయోజనాలు మరియు పానీయాలు (పాలు) ఉన్నాయి. అయినా, వారెందుకు కృతజ్ఞతలు చూపరు?

وَاتَّخَذُوا مِنْ دُونِ اللَّهِ آلِهَةً لَعَلَّهُمْ يُنْصَرُونَ ﴿٧٤﴾

74. మరియు వారు అల్లాహ్‌ను వదలి, ఇతరులనుఆరాధ్యదైవాలుగా చేసుకున్నారు.[28] బహుశా వారి వలన తమకు సహాయం దొరుకుతుందేమోననే ఆశతో!

لَا يَسْتَطِيعُونَ نَصْرَهُمْ وَهُمْ لَهُمْ جُنْدٌ مُحْضَرُونَ ﴿٧٥﴾

75. వారు (ఆ దైవాలు), తమకెలాంటి సహాయం చేయలేరు. అయినా! వీరు (సత్యతిరస్కారులు) వారి (ఆ దైవాల) కొరకు సైన్యం మాదిరిగా సర్వసన్నద్ధులై ఉన్నారు.[29]

فَلَا يَحْزُنْكَ قَوْلُهُمْ ۘ إِنَّا نَعْلَمُ مَا يُسِرُّونَ وَمَا يُعْلِنُونَ ﴿٧٦﴾

76. కావున (ఓ ము'హమ్మద్!) వారి మాటలు నిన్ను బాధింపనివ్వరాదు. వాస్తవానికి! మాకు, వారు దాచేవీ మరియు వెలిబుచ్చేవీ అన్నీ బాగా తెలుసు.

أَوَلَمْ يَرَ الْإِنْسَانُ أَنَّا خَلَقْنَاهُ مِنْ نُطْفَةٍ فَإِذَا هُوَ خَصِيمٌ مُبِينٌ ﴿٧٧﴾

77. ఏమీ? మానవుడు ఎరుగడా? నిశ్చయంగా, మేము అతనిని వీర్య బిందువుతో సృష్టించామని? అయినా! అతడు బహిరంగ ప్రత్యర్థిగా తయారయ్యాడు?[30]

وَضَرَبَ لَنَا مَثَلًا وَنَسِيَ خَلْقَهُ ۖ قَالَ مَنْ يُحْيِي الْعِظَامَ وَهِيَ رَمِيمٌ ﴿٧٨﴾

78. మరియు అతడు మాకు పోలికలు కల్పిస్తూ తన సృష్టినే మరచిపోయాడు. అతడు ఇలా అంటాడు: "కృశించిపోయిన ఈ ఎముకలను తిరిగి ఎవడు బ్రతికించగలడు?"

---

28. అంటే విగ్రహాలు, కల్పితదైవాలు, అవతారాలుగా భావించబడే మానవులు, సాధులు, సన్యాసులు, ప్రవక్తలు, షై'తాన్ మరియు దైవదూతలూ లేక ధనసంపత్తులు, బలం, శక్తి, అదృష్టం, శకునం మొదలైనవి. వీటినే వారు దైవాలుగా చేసుకొని ఆరాధిస్తున్నారు.

29. ఈ ఆయత్ యొక్క మరొక తాత్పర్యం ఈ విధంగా కూడా ఉంది: "వారు (ఆ దైవాలు), వీరికెలాంటి సహాయం చేయలేరు. కాని వారు (ఆ దైవాలు పునరుత్థాన దినమున తమను ఆరాధించిన వారికి) విరుద్ధ భటులుగా హాజరుచేయబడతారు." (ఇబ్నె-కసీ'ర్).

30. ఇటువంటి ఆయత్‌కు చూడండి, **16:4**.

قُلْ يُحْيِيهَا الَّذِي أَنشَأَهَا أَوَّلَ مَرَّةٍ ۖ وَهُوَ بِكُلِّ خَلْقٍ عَلِيمٌ ﴿٧٩﴾

79. ఇలా అను: "మొదట వాటిని పుట్టించిన ఆయనే, మళ్ళీ వాటిని బ్రతికిస్తాడు. మరియు ఆయనకు, ప్రతి దానిని సృష్టించే జ్ఞానముంది."

الَّذِي جَعَلَ لَكُم مِّنَ الشَّجَرِ الْأَخْضَرِ نَارًا فَإِذَا أَنتُم مِّنْهُ تُوقِدُونَ ﴿٨٠﴾

80. ఆయనే పచ్చని చెట్టునుండి మీ కొరకు అగ్నిని పుట్టించే వాడు, తరువాత మీరు దానినుండి మంటను వెలిగించు కుంటారు.

أَوَلَيْسَ الَّذِي خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ بِقَادِرٍ عَلَىٰ أَن يَخْلُقَ مِثْلَهُم ۚ بَلَىٰ وَهُوَ الْخَلَّاقُ الْعَلِيمُ ﴿٨١﴾

81. ఏమీ? ఆకాశాలనూ మరియు భూమినీ సృష్టించగల వాడు, వాటిలాంటి వాటిని మరల సృష్టించలేడా? ఎందుకు చేయలేడు! ఆయనే సర్వసృష్టికర్త, సర్వజ్ఞుడు.[31]

إِنَّمَا أَمْرُهُ إِذَا أَرَادَ شَيْئًا أَن يَقُولَ لَهُ كُن فَيَكُونُ ﴿٨٢﴾

82. నిశ్చయంగా, ఆయన విధాన మేమిటంటే! ఆయన ఏదైనా చేయదలచు కున్నప్పుడు దానితో: "అయిపో!" అని అంటాడు, అంతే! అది అయిపోతుంది.

فَسُبْحَانَ الَّذِي بِيَدِهِ مَلَكُوتُ كُلِّ شَيْءٍ وَإِلَيْهِ تُرْجَعُونَ ﴿٨٣﴾

83. ఎందుకంటే! సర్వలోపాలకు అతీతుడైన ఆయన (అల్లాహ్) చేతిలో ప్రతిదానికి సంబంధించిన సర్వాధికారాలు ఉన్నాయి మరియు మీరంతా ఆయన వైపునకే మరలింపబడతారు.

*****

---

31. చూడండి, 40:57, 46:33 మరియు 17:99.

***

37. సూరహ్ అ'స్-'సాఫ్ఫాత్

سُوْرَةُ الصَّافَّاتِ

ఈ సూరహ్ మధ్య మక్కా కాలంలో అవతరింపజేయబడింది. అ'స్ 'సాఫ్ఫాత్ అంటే వరుసలలో లేక పంక్తులలో నిలబడినవారు. ఈ సూరహ్ ఈ సమూహంలో నాలుగవది. ఇందులో నూ'హ్, ఇబ్రాహీమ్, మూసా, హారూన్, ఇల్యాస్, లూ'త్ మరియు యూనుస్ ('అలైహిమ్ స.)లు చెడుతో చేసిన పోరాటం మరియు వారికి లభించిన విజయాలు వివరించబడ్డాయి. ఇందులో 182 ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

وَالصّٰٓفّٰتِ صَفًّا ۙ﴿١﴾

1. వరుసగా బారులు తీరి నిలుచున్న వారి (దైవదూతల) సాక్షిగా!

فَالزّٰجِرٰتِ زَجْرًا ۙ﴿٢﴾

2. మేఘాలను నడిపించే వారి (దైవదూతల) సాక్షిగా![1]

فَالتّٰلِيٰتِ ذِكْرًا ۙ﴿٣﴾

3. ఈ ఉపదేశాన్ని(ఖుర్ఆన్‌ను, అల్లాహ్ దగ్గరి నుండి మానవులకు) తెచ్చే వారి (దైవదూతల) సాక్షిగా![2]

اِنَّ اِلٰهَكُمْ لَوَاحِدٌ ؕ﴿٤﴾

4. నిశ్చయంగా, మీ ఆరాధ్యదైవం కేవలం ఆయన (అల్లాహ్) ఒక్కడే![3]

رَبُّ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَمَا بَيْنَهُمَا وَرَبُّ الْمَشَارِقِ ؕ﴿٥﴾

5. ఆకాశాలు మరియు భూమి మరియు వాటి మధ్యనున్న వాటి ప్రభువు మరియు సూర్యోదయ (తూర్పు) స్థలాలకు ప్రభువు.[4]

---

1. ఈ ఆయత్ ఈ విధంగా కూడా వివరించబడింది. 'తరుమగొట్టే వారి సాక్షిగా!'

2. ఈ ఆయత్: 'ఖుర్ఆన్ పఠించేవారి సాక్షిగా!' అని కూడా వివరించబడింది.

3. పై మూడు ఆయతులలో దైవదూత ('అ.స.)ల వివిధ కార్యాలు వివరించబడ్డాయి. ప్రతిదీ అల్లాహ్ (సు.తా.) యొక్క సృష్టి మరియు ఆయనకు చెందినదే. కావున ఆయన తాను కోరిన దాని ప్రమాణం చేస్తాడు. కాని మానవులకు అల్లాహ్ (సు.తా.) తప్ప ఇతరుల ప్రమాణం చేయటం నిషిద్ధం ('హరాం) ఎందుకంటే ప్రమాణం తీసుకునే దానిని సాక్షిగా తీసుకోవలసి ఉంటుంది. మానవునికి అల్లాహ్ (సు.తా.) తప్ప మరొక ఉత్తమ సాక్షి లేడు. ఎందుకంటే కేవలం అల్లాహ్ (సు.తా.)యే సర్వసాక్షి.

4. చూడండి, **55:17**. అక్కడ రెండు తూర్పులు మరియు రెండు పడమరలు అని ఉంది. అంటే చలికాలం మరియు వేసవి కాలంలో సూర్యోదయం మరియు సూర్యాస్తమయం

اِنَّا زَيَّنَّا السَّمَآءَ الدُّنۡيَا بِزِيۡنَةِ اِۨلۡكَوَاكِبِ ۙ‏ ٦

6. నిశ్చయంగా, మేము భూలోకానికి దగ్గరి ఆకాశాన్ని నక్షత్రసముదాయాలతో అలంకరించాము;

وَحِفۡظًا مِّنۡ كُلِّ شَيۡطٰنٍ مَّارِدٍ ۚ‏ ٧

7. మరియు ధిక్కారి అయిన ప్రతి షైతాన్ నుండి కాపాడటానికి;[5]

لَا يَسَّمَّعُوۡنَ اِلَى الۡمَلَاِ الۡاَعۡلٰى وَيُقۡذَفُوۡنَ مِنۡ كُلِّ جَانِبٍ ۖ‏ ٨

8. ఇక వారు (షైతాన్‌లు), ఉన్నత స్థానాలలో ఉన్న నాయకుల (దైవదూతల) మాటలు వినలేరు మరియు వారు ప్రతి దిక్కునుండి తరమబడుతూ ఉంటారు.

دُحُوۡرًا وَّلَهُمۡ عَذَابٌ وَّاصِبٌ ۙ‏ ٩

9. ఎందుకంటే) వారు (షైతాన్‌లు) బహిష్కరించబడ్డారు. మరియు వారికి నిరంతరమైన శిక్ష ఉంది.

اِلَّا مَنۡ خَطِفَ الۡخَطۡفَةَ فَاَتۡبَعَهٗ شِهَابٌ ثَاقِبٌ‏ ١٠

10. కాని, ఎవడైనా (ఏ షైతానైనా), దేనినైనా ఎగురవేసుకొని పోతున్నట్లైతే, మండే అగ్నిజ్వాల అతనిని వెంబడిస్తుంది.[6]

فَاسۡتَفۡتِهِمۡ اَهُمۡ اَشَدُّ خَلۡقًا اَمۡ مَّنۡ خَلَقۡنَا ؕ اِنَّا خَلَقۡنٰهُمۡ مِّنۡ طِيۡنٍ لَّازِبٍ‏ ١١

11. అయితే వారిని అడగండి: "ఏమీ? వారు (మానవులు) దృఢమైన సృష్టా! లేక, మేము సృష్టించింది (ఈ సృష్టి దృఢమైనదా)?" నిశ్చయంగా, మేము వారిని జిగట మట్టి (తీనిల్లాజిబ్)తో సృష్టించాము.

بَلۡ عَجِبۡتَ وَيَسۡخَرُوۡنَ‏ ١٢

12. వాస్తవానికి, నీవైతే ఆశ్చర్యపడు తున్నావు, కాని వారు ఎగతాళిచేస్తున్నారు.

وَاِذَا ذُكِّرُوۡا لَا يَذۡكُرُوۡنَ‏ ١٣

13. మరియు వారికి ఉపదేశమిచ్చినపుడు, వారు దానిని స్వీకరించరు.

అయ్యే రెండు చివరలు. వాస్తవానికి సంవత్సరపు ప్రతిరోజున సూర్యుడు ఒక క్రొత్త చోటునుండి ఉదయిస్తాడు మరియు ఒక క్రొత్త చోటులో అస్తమిస్తాడు (ఫత్హ్ అల్-ఖదీర్).

5. చూడండి, **15:17** నక్షత్రాల ఉనికికి మూడు కారణాలున్నాయి. (**1**) ఆకాశపు అలంకరణ. (**2**) షైతానులు ఆకాశాలలోకి పోయి దైవదూతల మాటలు వినటానికి ప్రయత్నిస్తే వాటిని తరుమటం. (**3**) రాత్రి చీకటిలో మానవులకు మార్గదర్శకత్వము చేయటం. ఈ మూడు తప్ప ఇతర ఉపయోగాలు పేర్కొనబడలేదు.

6. చూడండి, **15:18**.

وَإِذَا رَأَوْا آيَةً يَسْتَسْخِرُونَ ﴿١٤﴾

14. మరియు వారొక సంకేతాన్ని చూసినప్పుడు, దానిని ఎగతాళిచేస్తారు.

وَقَالُوا إِنْ هَٰذَا إِلَّا سِحْرٌ مُبِينٌ ﴿١٥﴾

15. మరియు వారిలా అంటారు: "ఇది స్పష్టమైన మంత్రజాలం మాత్రమే!

أَإِذَا مِتْنَا وَكُنَّا تُرَابًا وَعِظَامًا أَإِنَّا لَمَبْعُوثُونَ ﴿١٦﴾

16. "ఏమిటి? మేము మరణించి మట్టిగా, ఎముకలుగా (అస్థిపంజరంగా) మారిపోయిన తరువాత కూడా మరల సజీవులుగా లేపబడతామా?

أَوَآبَاؤُنَا الْأَوَّلُونَ ﴿١٧﴾

17. "ఏమిటి? మరియు పూర్వీకులైన మా తాతముత్తాతలు కూడానా?"

قُلْ نَعَمْ وَأَنْتُمْ دَاخِرُونَ ﴿١٨﴾

18. వారితో ఇలా అను: "అవును! అప్పుడు మీరు అధమమైనవారు అవుతారు."[7]

فَإِنَّمَا هِيَ زَجْرَةٌ وَاحِدَةٌ فَإِذَا هُمْ يَنْظُرُونَ ﴿١٩﴾

19. నిశ్చయంగా, అది ఒక పెద్ద ధ్వని మాత్రమే (రెండవ బాకా), అప్పుడు వారు (లేచి) చూస్తూ ఉండిపోతారు.

وَقَالُوا يَا وَيْلَنَا هَٰذَا يَوْمُ الدِّينِ ﴿٢٠﴾

20. మరియువారుఇలాఅంటారు: "అయ్యో! మాదౌర్భాగ్యం! ఇదే ఆ తీర్పుదినం."

هَٰذَا يَوْمُ الْفَصْلِ الَّذِي كُنْتُمْ بِهِ تُكَذِّبُونَ ﴿٢١﴾

21. (అప్పుడు వారితో ఇలా అనబడు తుంది): "మీరు అబద్ధమని తిరస్కరిస్తూ ఉండే న్యాయవిచారణదినం ఇదే!"[8] **(1/4)**

احْشُرُوا الَّذِينَ ظَلَمُوا وَأَزْوَاجَهُمْ وَمَا كَانُوا يَعْبُدُونَ ﴿٢٢﴾

22. * (దైవదూతలతో ఇలా అనబడు తుంది): 'ఆ దుర్మార్గులను సమావేశపరచండి! మరియు వారి సహవాసులను మరియు వారు ఆరాధిస్తూ ఉన్న వారిని

مِنْ دُونِ اللَّهِ فَاهْدُوهُمْ إِلَىٰ صِرَاطِ الْجَحِيمِ ﴿٢٣﴾

23. "అల్లాహ్‌ను కాదని! తరువాత వారందరికీ ప్రజ్వలించే నరకాగ్ని మార్గాన్ని చూపండి;

---

7. చూడండి, **27:87** మరియు **40:60**.
8. చూడండి, **77:13**.

وَقِفُوْهُمْ اِنَّهُمْ مَّسْـُٔوْلُوْنَ ﴿٢٤﴾

24. "మరియు వారిని అక్కడ నిలబెట్టండి. వాస్తవానికి వారిని ప్రశ్నించవలసి ఉంది.

مَا لَكُمْ لَا تَنَاصَرُوْنَ ﴿٢٥﴾

25. "మీకేమైంది? మీరు పరస్పరం ఎందుకు సహాయం చేసుకోవటం లేదు?"

بَلْ هُمُ الْيَوْمَ مُسْتَسْلِمُوْنَ ﴿٢٦﴾

26. అలాకాదు! ఆ రోజు వారు తమను తాము అల్లాహ్‌కు అప్పగించుకుంటారు.

وَاَقْبَلَ بَعْضُهُمْ عَلٰى بَعْضٍ يَّتَسَآءَلُوْنَ ﴿٢٧﴾

27. మరియు వారు ఒకరి వైపునకు మరొకరు మరలి ఇలా ప్రశ్నించుకుంటారు.

قَالُوْٓا اِنَّكُمْ كُنْتُمْ تَاْتُوْنَنَا عَنِ الْيَمِيْنِ ﴿٢٨﴾

28. కొందరు అంటారు: "మీరు మా వద్దకు (మమ్మల్ని మోసగించటానికి) మా కుడివైపు నుండి వచ్చేవారు!"[9]

قَالُوْا بَلْ لَّمْ تَكُوْنُوْا مُؤْمِنِيْنَ ﴿٢٩﴾

29. ఇతరులు ఇలా జవాబిస్తారు: "అలా కాదు, మీఅంతట మీరే విశ్వసించేవారుకాదు.

وَمَا كَانَ لَنَا عَلَيْكُمْ مِّنْ سُلْطٰنٍ ۚ بَلْ كُنْتُمْ قَوْمًا طٰغِيْنَ ﴿٣٠﴾

30. "మాకు మీపై ఎలాంటి అధికారం ఉండేది కాదు. అలాకాదు! మీరే తలబిరుసు తనం చూపేవారు.[10]

فَحَقَّ عَلَيْنَا قَوْلُ رَبِّنَآ ۖ اِنَّا لَذَآئِقُوْنَ ﴿٣١﴾

31. "కావున, ఇప్పుడు మన ప్రభువు వాక్కు మనపై పూర్తిఅయ్యింది. నిశ్చయంగా మనమంతా (శిక్షను) రుచిచూడగలము.

فَاَغْوَيْنٰكُمْ اِنَّا كُنَّا غٰوِيْنَ ﴿٣٢﴾

32. "కావున మేము మిమ్మల్ని తప్పు దారిలో పడవేశాము, నిశ్చయంగా, మేము కూడా మార్గభ్రష్టులమై ఉంటిమి!"[11]

فَاِنَّهُمْ يَوْمَئِذٍ فِى الْعَذَابِ مُشْتَرِكُوْنَ ﴿٣٣﴾

33. అప్పుడు నిశ్చయంగా, వారందరూ ఆ రోజు, శిక్షలో భాగస్వాములవుతారు.

اِنَّا كَذٰلِكَ نَفْعَلُ بِالْمُجْرِمِيْنَ ﴿٣٤﴾

34. నిశ్చయంగా, మేము అపరాధులతో ఇదే విధంగా ప్రవర్తిస్తాము.

---

9. అంటే ధర్మం మరియు సత్యం పేరట వచ్చేవారు. అంటే వారు ఆచరించే ధర్మమే సత్యమైనదని!
10. ఇలాంటి ఆయత్‌లకు చూడండి, 14:21, 40:47-48, 34:31-32, 33:67-68, 7:38-39.
11. చివరకు వారి నాయకులు ఒప్పుకుంటారు, వారు స్వయంగా తప్పుదారిలో ఉండి, తమ అనుచరులను కూడా తప్పుదారి పట్టించారని! షైతాన్ మాటల కోసం చూడండి, 14:22.

35. వాస్తవానికి, వారితో: "అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్యదైవం లేడు." అని అన్నప్పుడు, వారు దురహంకారం చూపేవారు.

إِنَّهُمْ كَانُوٓا۟ إِذَا قِيلَ لَهُمْ لَآ إِلَٰهَ إِلَّا ٱللَّهُ يَسْتَكْبِرُونَ ﴿٣٥﴾

36. మరియు వారు ఇలా అనేవారు: "ఏమిటి? మేము ఒక పిచ్చికవి కొరకు మా ఆరాధ్యదైవాలను త్యజించాలా?"[12]

وَيَقُولُونَ أَئِنَّا لَتَارِكُوٓا۟ ءَالِهَتِنَا لِشَاعِرٍ مَّجْنُونٍۭ ﴿٣٦﴾

37. వాస్తవానికి, అతను (ము'హమ్మద్) సత్యాన్ని తీసుకొనివచ్చాడు. మరియు అతను (తనకు పూర్వం వచ్చిన) ప్రవక్తలను సత్యవంతులని ధృవపరచాడు.

بَلْ جَآءَ بِٱلْحَقِّ وَصَدَّقَ ٱلْمُرْسَلِينَ ﴿٣٧﴾

38. నిశ్చయంగా, మీరు బాధాకరమైన శిక్షను రుచిచూడ గలరు;

إِنَّكُمْ لَذَآئِقُوا۟ ٱلْعَذَابِ ٱلْأَلِيمِ ﴿٣٨﴾

39. మరియు మీకు, మీరు చేస్తూ ఉండిన కర్మలకు తగిన ఫలితం తప్ప, మరేమీ ఇవ్వబడదు

وَمَا تُجْزَوْنَ إِلَّا مَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٣٩﴾

40. ఎన్నుకోబడిన అల్లాహ్ దాసులకు తప్ప![13]

إِلَّا عِبَادَ ٱللَّهِ ٱلْمُخْلَصِينَ ﴿٤٠﴾

41. అలాంటి వారి కొరకు వారికి తెలిసి ఉన్న జీవనోపాధి ఉంది;[14]

أُو۟لَٰٓئِكَ لَهُمْ رِزْقٌ مَّعْلُومٌ ﴿٤١﴾

42. అన్నిరకాల ఫలాలు. మరియు వారు ఆదరించబడతారు;

فَوَٰكِهُ ۖ وَهُم مُّكْرَمُونَ ﴿٤٢﴾

43. పరమ సుఖాలు గల స్వర్గవనాలలో;

فِى جَنَّٰتِ ٱلنَّعِيمِ ﴿٤٣﴾

44. ఆసనాల మీద ఒకరికొకరు ఎదురెదురుగా కూర్చొని ఉంటారు;[15]

عَلَىٰ سُرُرٍ مُّتَقَٰبِلِينَ ﴿٤٤﴾

---

12. వారు దైవప్రవక్త ('స'అస)ను పిచ్చికవి మరియు దివ్యఖుర్ఆన్‌ను కవిత్వం అని హేళన చేసేవారు. చూడండి, **36:69**.

13. వారికి అంటే అల్లాహ్ (సు.తా.) ఎన్నుకొన్న దాసులకు పదిరెట్లు పుణ్యఫలితం లభిస్తుంది చూడండి, **6:160**.

14. చూడండి, **2:25**.

15. చూడండి, **15:47**.

45. వారి మధ్య ప్రవహించే చెలమల నుండి, పానీయపు (మధు) పాత్రలు త్రిప్పబడుతుంటాయి;

يُطَافُ عَلَيْهِم بِكَأْسٍ مِّن مَّعِينٍۭ ﴿٤٥﴾

46. అది తెల్లగా (మెరిసిపోతూ) త్రాగే వారికి ఎంతో రుచికరమైనదిగా ఉంటుంది;

بَيْضَآءَ لَذَّةٍ لِّلشَّٰرِبِينَ ﴿٤٦﴾

47. దానివల్ల వారికి ఎలాంటి బాధా కలుగదు మరియు వారు తమ తెలివినీ పోగొట్టుకోరు.

لَا فِيهَا غَوْلٌ وَلَا هُمْ عَنْهَا يُنزَفُونَ ﴿٤٧﴾

48. మరియు వారి దగ్గర, శీలవతులైన తమ చూపులను నిగ్రహించుకునే, అందమైన కళ్ళుగల స్త్రీలు ఉంటారు.[16]

وَعِندَهُمْ قَٰصِرَٰتُ ٱلطَّرْفِ عِينٌ ﴿٤٨﴾

49. వారు దాచబడిన గ్రుడ్లవలే (కోమలంగా) ఉంటారు.[17]

كَأَنَّهُنَّ بَيْضٌ مَّكْنُونٌ ﴿٤٩﴾

50. అప్పుడు వారు ఒకరివైపుకొకరు మరలి, పరస్పరం ఇలా ప్రశ్నించుకుంటారు.

فَأَقْبَلَ بَعْضُهُمْ عَلَىٰ بَعْضٍ يَتَسَآءَلُونَ ﴿٥٠﴾

51. వారిలో ఒకడు అంటాడు: "వాస్తవానికి (భూలోకంలో) నాకొక స్నేహితుడు (ఖరీనున్) ఉండేవాడు;

قَالَ قَآئِلٌ مِّنْهُمْ إِنِّى كَانَ لِى قَرِينٌ ﴿٥١﴾

52. "అతడు నన్ను ఇలా అడిగేవాడు: 'ఏమీ? నీవు కూడా (పునరుత్థానం) నిజమేనని నమ్మేవారిలో ఒకడివా?

يَقُولُ أَءِنَّكَ لَمِنَ ٱلْمُصَدِّقِينَ ﴿٥٢﴾

53. 'ఏమీ? మనం చనిపోయి మట్టిగా ఎముకలుగా మారిపోయిన తరువాత కూడా నిశ్చయంగా, మనకు ప్రతిఫలమనేది ఉంటుందా?' "

أَءِذَا مِتْنَا وَكُنَّا تُرَابًا وَعِظَٰمًا أَءِنَّا لَمَدِينُونَ ﴿٥٣﴾

54. అతడు ఇంకా ఇలా అంటాడు: "ఏమీ? మీరు అతనిని చూడదలచుకున్నారా?"

قَالَ هَلْ أَنتُم مُّطَّلِعُونَ ﴿٥٤﴾

---

16. చూడండి, 38:52.
17. చూడండి, 56:34 ఉష్ట్రపక్షి (నిప్పుకోడి) తన గ్రుడ్లను భద్రంగా దాచినందుకు అవి ఎంత సౌందర్యంగా ఉంటాయో స్వర్గపు 'హూర్‌లు అలాగే ఉంటారు.

فَاطَّلَعَ فَرَاٰهُ فِيْ سَوَآءِ الْجَحِيْمِ ﴿٥٥﴾

55. తరువాత అతడు తొంగిచూసి, అతనిని (తన పూర్వ స్నేహితుణ్ణి) భగభగ మండే నరకాగ్ని మధ్యలో చూస్తాడు.

قَالَ تَاللّٰهِ اِنْ كِدْتَّ لَتُرْدِيْنِ ﴿٥٦﴾

56. అతనితో (ఆ స్నేహితునితో), అతడు అంటాడు: "అల్లాహ్ సాక్షిగా! నీవు నన్ను నాశనంచేసి ఉండేవాడివే!

وَلَوْلَا نِعْمَةُ رَبِّيْ لَكُنْتُ مِنَ الْمُحْضَرِيْنَ ﴿٥٧﴾

57. "ఒకవేళ నా ప్రభువు అనుగ్రహమే లేకున్నట్లయితే! నేనుకూడా (నరకానికి) హాజరుచేయబడినవారిలో చేరిపోయేవాడిని."

اَفَمَا نَحْنُ بِمَيِّتِيْنَ ﴿٥٨﴾

58. (తరువాత ఆ స్వర్గవాసి తన సహచరులతో అంటాడు): "ఏమీ? ఇక మనం మరల చనిపోము కదా?

اِلَّا مَوْتَتَنَا الْاُوْلٰى وَمَا نَحْنُ بِمُعَذَّبِيْنَ ﴿٥٩﴾

59. "మన మొదటి (భూలోక) మరణం తప్ప! మనకు ఇక ఎలాంటి శిక్ష పడదు కదా?"

اِنَّ هٰذَا لَهُوَ الْفَوْزُ الْعَظِيْمُ ﴿٦٠﴾

60. నిశ్చయంగా, ఇదే ఆ గొప్ప సాఫల్యం (విజయం).[18]

لِمِثْلِ هٰذَا فَلْيَعْمَلِ الْعٰمِلُوْنَ ﴿٦١﴾

61. ఇలాంటి (స్థానం) పొందటానికి పాటుపడేవారు పాటుపడాలి.

اَذٰلِكَ خَيْرٌ نُّزُلًا اَمْ شَجَرَةُ الزَّقُّوْمِ ﴿٦٢﴾

62. ఏమీ? ఇలాంటి ఆతిథ్యం మేలైనదా? లేక జముడుఫలపు[19] ఆతిథ్యమా?

اِنَّا جَعَلْنٰهَا فِتْنَةً لِّلظّٰلِمِيْنَ ﴿٦٣﴾

63. నిశ్చయంగా, మేము దానిని, దుర్మార్గుల కొరకు ఒక పరీక్షగా చేశాము.

اِنَّهَا شَجَرَةٌ تَخْرُجُ فِيْٓ اَصْلِ الْجَحِيْمِ ﴿٦٤﴾

64. నిశ్చయంగా, అది నరకపు అడుగు భాగంనుండి మొలిచే ఒక చెట్టు;

---

18. అంటే తీర్పు తరువాత స్వర్గవాసులు ఎల్లప్పుడు స్వర్గంలో మరియు నరకవాసులు శాశ్వతంగా నరకంలో ఉంటారు. అప్పుడు మరణాన్ని ఒక గొర్రె ఆకారంలో తెచ్చి స్వర్గనరకాల మధ్య జిబ్హ చేయడం జరుగుతుంది, ('హదీస్').

19. అజ్-'జ్ఖూము: జముడుచెట్టు ఫలం. ఇది అరబ్ తిహామహ్ ప్రాంతాలలో ఉన్నదేనని కొందరు వ్యాఖ్యాతల అభిప్రాయం. ఇది ఎంతో చేదైన దుర్వాసన గల ఫలం. ఇంకా చూడండి, **17:60, 44:43** మరియు **56:52**.

65. దాని మొగ్గలు షై'తానుల తలలవలే ఉంటాయి.

طَلْعُهَا كَأَنَّهُ رُءُوسُ الشَّيَاطِينِ ٦٥

66. నిశ్చయంగా, వారు దానినుంచే తింటారు మరియు దానితోనే తమకడుపులు నింపుకుంటారు.

فَإِنَّهُمْ لَآكِلُونَ مِنْهَا فَمَالِئُونَ مِنْهَا الْبُطُونَ ٦٦

67. తరువాత నిశ్చయంగా, దాని మీద వారికి త్రాగటానికి సలసల కాగే పానీయం మాత్రమే ఉంటుంది.[20]

ثُمَّ إِنَّ لَهُمْ عَلَيْهَا لَشَوْبًا مِنْ حَمِيمٍ ٦٧

68. ఆ తరువాత నిశ్చయంగా, వారి మరలింపు కేవలం భగభగ మండే నరకాగ్ని వైపునకే అవుతుంది.

ثُمَّ إِنَّ مَرْجِعَهُمْ لَإِلَى الْجَحِيمِ ٦٨

69. నిశ్చయంగా, అప్పుడు వారు తమ తండ్రితాతలు, మార్గభ్రష్టత్వంలో ఉండేవారని కనుగొంటారు!

إِنَّهُمْ أَلْفَوْا آبَاءَهُمْ ضَالِّينَ ٦٩

70. మరియు తాము కూడా వారి అడుగు జాడలను అనుసరించటానికి త్వరపడుతూ ఉండేవారమని!

فَهُمْ عَلَىٰ آثَارِهِمْ يُهْرَعُونَ ٧٠

71. మరియు వాస్తవానికి వారి పూర్వీకులు కూడా చాలామంది మార్గభ్రష్టులుగానే ఉండే వారు.

وَلَقَدْ ضَلَّ قَبْلَهُمْ أَكْثَرُ الْأَوَّلِينَ ٧١

72. మరియు వాస్తవానికి మేము వారి వద్దకు హెచ్చరిక చేయటానికి (సందేశ హరులను) పంపిఉన్నాము.

وَلَقَدْ أَرْسَلْنَا فِيهِمْ مُنْذِرِينَ ٧٢

73. ఇక చూడండి! హెచ్చరిక చేయబడిన వారి పర్యవసానం ఎలా ఉండిందో!

فَانْظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُنْذَرِينَ ٧٣

74. ఎన్నుకోబడిన అల్లాహ్ దాసులుతప్ప!

إِلَّا عِبَادَ اللَّهِ الْمُخْلَصِينَ ٧٤

---

20. చూడండి, 47:15.

وَلَقَدْ نَادٰىنَا نُوْحٌ فَلَنِعْمَ الْمُجِيْبُوْنَ ﴿٧٥﴾

75. మరియు వాస్తవంగా, నూ'హ్[21] మమ్మల్ని వేడుకున్నాడు. ఎందుకంటే, మేము (ప్రార్థనలకు) ప్రత్యుత్తర మిచ్చేవారిలో సర్వోత్తములము.

وَنَجَّيْنٰهُ وَاَهْلَهٗ مِنَ الْكَرْبِ الْعَظِيْمِ ﴿٧٦﴾

76. మరియు మేము అతనిని మరియు అతని కుటుంబంవారిని మహా విపత్తు (జలప్రళయం) నుండి కాపాడాము.[22]

وَجَعَلْنَا ذُرِّيَّتَهٗ هُمُ الْبٰقِيْنَ ﴿٧٧﴾

77. మరియు అతని సంతతివారిని మాత్రమే మిగిలి ఉండేటట్లు చేశాము.[23]

وَتَرَكْنَا عَلَيْهِ فِى الْاٰخِرِيْنَ ﴿٧٨﴾

78. మరియు తరువాత వచ్చేవారిలో అతని కీర్తిని (పేరు ప్రతిష్ఠలను) నిలిపాము.

سَلٰمٌ عَلٰى نُوْحٍ فِى الْعٰلَمِيْنَ ﴿٧٩﴾

79. సర్వ లోకాలలో నూ'హ్‌కు శాంతి కలుగు గాక (సలాం)!

اِنَّا كَذٰلِكَ نَجْزِى الْمُحْسِنِيْنَ ﴿٨٠﴾

80. నిశ్చయంగా, మేము సజ్జనులకు ఈ విధంగా ప్రతిఫలం ఇస్తూ ఉంటాము.

اِنَّهٗ مِنْ عِبَادِنَا الْمُؤْمِنِيْنَ ﴿٨١﴾

81. నిశ్చయంగా, అతను మా విశ్వాసులైన దాసులలోని వాడు.

ثُمَّ اَغْرَقْنَا الْاٰخَرِيْنَ ﴿٨٢﴾

82. తరువాత మేము ఇతరులను ముంచివేశాము. (3/8)

وَاِنَّ مِنْ شِيْعَتِهٖ لَاِبْرٰهِيْمَ ﴿٨٣﴾

83. * మరియు నిశ్చయంగా, అతనిని అనుసరించిన వారిలో ఇబ్రాహీమ్ ఒకడు.

اِذْ جَآءَ رَبَّهٗ بِقَلْبٍ سَلِيْمٍ ﴿٨٤﴾

84. అతను తన ప్రభువు సాన్నిధ్యానికి నిర్మల హృదయంతో వచ్చి;

---

21. నూ'హ్ ('అ.స.) గాథ కోసం చూడండి, 11:25-48.

22. అహ్లున్: అంటే అతని కుటుంబంవారే కాక అతనితో బాటు విశ్వసించిన అతని అనుచరులు కూడాను.

23. నూ'హ్ ('అ.స.) భార్య మరియు అతని ఒక కుమారుడు విశ్వసించలేదు. కాబట్టి వారుమునిగి పోయారు. అతని కుమారులలో 'హామ్, సామ్, యాఫస్'లు నావలో ఉన్నారు. (1) సామ్ నుండి 'అరబ్బులు, పర్షియన్‌లు, యూరోపియన్‌లు మరియు యూదులు, (2) 'హామ్ సంతతి నుండి సూడాన్, ఇండియా, 'హబషా, ఖిబ్తీలు, బర్‌బర్‌లు మరియు (3) యాఫస్' సంతతి నుండి తుర్కీలు, ఖజర్, యఅ'జూజ్‌మఅ'జూజ్ మొదలైనవారు పుట్టారని చెబుతారు. (ఫ'త్హుల్-ఖదీర్).

85. అతను తన తండ్రి మరియు తనజాతి వారితో ఇలా అన్నాడు: "మీరు దేనిని ఆరాధిస్తున్నారు?

اِذۡ قَالَ لِاَبِيۡهِ وَقَوۡمِهٖ مَاذَا تَعۡبُدُوۡنَ ۚ‏ ﴿٨٥﴾

86. "ఏమీ? మీరు అల్లాహ్‌ను వదలి మిథ్యదైవాలను (బూటకదైవాలను) ఆరాధించ గోరుతున్నారా?

اَئِفۡكًا اٰلِهَةً دُوۡنَ اللّٰهِ تُرِيۡدُوۡنَ ؕ‏ ﴿٨٦﴾

87. "అయితే సర్వలోకాల ప్రభువును గురించి మీ అభిప్రాయమేమిటి?"

فَمَا ظَنُّكُمۡ بِرَبِّ الۡعٰلَمِيۡنَ‏ ﴿٨٧﴾

88. ఆ తరువాత, అతను నక్షత్రాలవైపుకు తన దృష్టిని సారించాడు;[24]

فَنَظَرَ نَظۡرَةً فِى النُّجُوۡمِ ۙ‏ ﴿٨٨﴾

89. అప్పుడు అతను ఇలా అన్నాడు: "నిశ్చయంగా, నా ఆరోగ్యం బాగులేదు."[25]

فَقَالَ اِنِّىۡ سَقِيۡمٌ‏ ﴿٨٩﴾

90. కావున వారు అతనిని వదలిపెట్టి వెళ్ళిపోయారు.

فَتَوَلَّوۡا عَنۡهُ مُدۡبِرِيۡنَ‏ ﴿٩٠﴾

91. తరువాత అతను మెల్లగా వారిదేవతల (విగ్రహాల) దగ్గరికి వెళ్ళి ఇలా అన్నాడు: "మీరు తినటం లేదేమిటి?

فَرَاغَ اِلٰٓى اٰلِهَتِهِمۡ فَقَالَ اَلَا تَاۡكُلُوۡنَ‌ۚ‏ ﴿٩١﴾

92. "మీ కేమైంది? మీరెందుకు మాట్లాడరు?"

مَا لَـكُمۡ لَا تَنۡطِقُوۡنَ‏ ﴿٩٢﴾

93. తరువాత అతను వాటి వద్దకు వెళ్ళి తన కుడిచేతితో వాటిని పగులగొట్టాడు.[26]

فَرَاغَ عَلَيۡهِمۡ ضَرۡبًۢا بِالۡيَمِيۡنِ‏ ﴿٩٣﴾

94. అప్పుడు, వారు (ప్రజలు) అతని దగ్గరకు త్వరత్వరగా వచ్చారు.

فَاَقۡبَلُوۡۤا اِلَيۡهِ يَزِفُّوۡنَ‏ ﴿٩٤﴾

95. అతను (ఇబ్రాహీమ్) వారితో అన్నాడు: "ఏమీ? మీరు చెక్కిన వాటినే మీరు ఆరాధిస్తారా?

قَالَ اَتَعۡبُدُوۡنَ مَا تَنۡحِتُوۡنَ ۙ‏ ﴿٩٥﴾

---

24. చూడండి, **6:76-78**.
25. చూడండి, **21:63**.
26. వివరాలకు చూడండి, **21:58**.

وَاللّٰهُ خَلَقَكُمْ وَمَا تَعْمَلُوْنَ ﴿٩٦﴾

96. "వాస్తవానికి, మిమ్మల్ని మరియు మీరు (చెక్కి) చేసిన వాటిని సృష్టించింది అల్లాహ్‌యే కదా!"[27]

قَالُوا ابْنُوْا لَهٗ بُنْيَانًا فَاَلْقُوْهُ فِى الْجَحِيْمِ ﴿٩٧﴾

97. వారు (పరస్పరం ఇలా చెప్పుకున్నారు): "ఇతనికొరకు ఒక (అగ్ని) గుండం నిర్మించి, తరువాత ఇతనిని ఆ భగభగ మండే అగ్నిలో పడవేయండి!"

فَاَرَادُوْا بِهٖ كَيْدًا فَجَعَلْنٰهُمُ الْاَسْفَلِيْنَ ﴿٩٨﴾

98. కావున, వారు అతనికి విరుద్ధంగా పన్నాగాలు పన్నారు, కాని మేము వారిని కించపరచాము.

وَقَالَ اِنِّىْ ذَاهِبٌ اِلٰى رَبِّىْ سَيَهْدِيْنِ ﴿٩٩﴾

99. మరియు అతను (ఇబ్రాహీమ్) అన్నాడు: "నిశ్చయంగా, నేను నా ప్రభువు (తీసుకొని వెళ్ళే) వైపునకు వెళ్ళిపోతాను. ఆయనే నాకు మార్గదర్శకత్వం చేస్తాడు."[28]

رَبِّ هَبْ لِىْ مِنَ الصّٰلِحِيْنَ ﴿١٠٠﴾

100. (అతను ఇలా ప్రార్థించాడు): "ఓ నా ప్రభూ! నాకు సద్వర్తనుడైన (కుమారుణ్ణి) ప్రసాదించు!"

فَبَشَّرْنٰهُ بِغُلٰمٍ حَلِيْمٍ ﴿١٠١﴾

101. కావున మేము అతనికి సహనశీలుడైన కుమారుని శుభవార్తనిచ్చాము.[29]

فَلَمَّا بَلَغَ مَعَهُ السَّعْىَ قَالَ يٰبُنَىَّ اِنِّىْۤ اَرٰى فِى الْمَنَامِ اَنِّىْۤ اَذْبَحُكَ فَانْظُرْ مَاذَا تَرٰى ؕ قَالَ يٰۤاَبَتِ افْعَلْ مَا تُؤْمَرُ ۫ سَتَجِدُنِىْۤ اِنْ شَآءَ اللّٰهُ مِنَ الصّٰبِرِيْنَ ﴿١٠٢﴾

102. ఆ బాలుడు అతనికి తోడుగా శ్రమ చేయగల వయస్సుకు చేరుకున్నప్పుడు, అతను (ఇబ్రాహీమ్) అన్నాడు: "ఓ నా కుమారా! వాస్తవానికి నేను నిన్ను బలి (జి'బ్'హ్) చేస్తున్నట్లుగా కలలోచూశాను, ఇక నీ సలహా ఏమిటో చెప్పు!" అతను (ఇస్మా'యీల్) అన్నాడు: "ఓ నాన్నా! నీకు ఇవ్వబడిన ఆజ్ఞను నెరవేర్చు. అల్లాహ్ కోరితే నీవు నన్ను సహనశీలునిగా పొందగలవు!"

---

27. సర్వసృష్టికి మూలాధారి అల్లాహ్ (సు.తా.) మాత్రమే! కావున ఆయనను ఆరాధించకుండా మీరు మీ చేతులతో తయారు చేసిన వాటిని ఎందుకు ఆరాధిస్తున్నారు.

28. ఇబ్రాహీమ్ ('అ.స.) మొదట బాబుల్ అనే నగరంలో ఉండేవారు. అది ఇరాఖ్‌లో ఉంది. ఆ తరువాత అతను షామ్ వైపునకు వెళ్ళిపోయారు.

29. అతను ఇబ్రాహీమ్ ('అ.స.) మొదటి కుమారుడు ఇస్మా'యీల్ ('అ.స.).

فَلَمَّآ اَسْلَمَا وَتَلَّهٗ لِلْجَبِيْنِ ﴿١٠٣﴾

103. ఆ తరువాత వారిద్దరూ ఆయన (అల్లాహ్) ఆజ్ఞను నెరవేర్చటానికి సిద్ధపడ్డారు. మరియు అతను (ఇబ్రాహీమ్) అతనిని (ఇస్మా'యీల్‌ను) నుదుటిపై బోర్లా పరుండబెట్టాడు.

وَنَادَيْنٰهُ اَنْ يّٰٓاِبْرٰهِيْمُ ﴿١٠٤﴾

104. మరియు మేము అతనిని పిలుస్తూ ఇలా అన్నాము: "ఓ ఇబ్రాహీమ్!

قَدْ صَدَّقْتَ الرُّءْيَا ۚ اِنَّا كَذٰلِكَ نَجْزِى الْمُحْسِنِيْنَ ﴿١٠٥﴾

105. "వాస్తవంగా, నీవు కలను నిజం చేసి చూపించావు!" నిశ్చయంగా, మేము సజ్జనులకు ఇలాంటి ప్రతిఫలమిస్తాము.

اِنَّ هٰذَا لَهُوَ الْبَلٰٓؤُا الْمُبِيْنُ ﴿١٠٦﴾

106. నిశ్చయంగా ఇదొక స్పష్టమైన (కఠిన) పరీక్ష.

وَفَدَيْنٰهُ بِذِبْحٍ عَظِيْمٍ ﴿١٠٧﴾

107. మరియు మేము అతనికి (ఇస్మా'యీల్‌కు) బదులుగా ఒక గొప్ప బలిని పరిహారంగా ఇచ్చాము.[30]

وَتَرَكْنَا عَلَيْهِ فِى الْاٰخِرِيْنَ ﴿١٠٨﴾

108. మరియు తరువాత వచ్చేతరాలలో అతని కీర్తిని నిలిపాము.

سَلٰمٌ عَلٰٓى اِبْرٰهِيْمَ ﴿١٠٩﴾

109. "ఇబ్రాహీమ్‌కు శాంతి కలుగు గాక (సలాం)!"

كَذٰلِكَ نَجْزِى الْمُحْسِنِيْنَ ﴿١١٠﴾

110. ఈ విధంగా మేము సజ్జనులకు ప్రతిఫలమిస్తాము.

اِنَّهٗ مِنْ عِبَادِنَا الْمُؤْمِنِيْنَ ﴿١١١﴾

111. నిశ్చయంగా, అతను (ఇబ్రాహీమ్) విశ్వసించిన మా దాసులలోని వాడు!

وَبَشَّرْنٰهُ بِاِسْحٰقَ نَبِيًّا مِّنَ الصّٰلِحِيْنَ ﴿١١٢﴾

112. మరియు మేము అతనికి ఇస్'హాఖ్ యొక్క శుభవార్తను ఇచ్చాము, అతను ఒక సద్వర్తనుడైన ప్రవక్త.[31]

---

30. ఈ బలి ఒక గొర్రె. అది ఇస్మా'యీల్ ('అ.స.)కు బదులుగా పంపబడింది. అది బలి చేయబడింది. దీని జ్ఞాపకార్థమే ముస్లింలు ప్రతి సంవత్సరం జు'ల్ హజ్జ్‌లో బలి (ఖుర్బానీ) ఇస్తారు. వివరాల కోసం చూడండి, 22:27-37 మరియు 2:196-203.

31. ఒక కుమారుణ్ణి జి'బ్హ్ చేసిన గాథ తరువాత మరొక కుమారుని, ఇ'స్హాఖ్ ('అ.స.) యొక్క

113. మరియు మేము అతనిని (ఇబ్రాహీమ్‌ను) మరియు ఇస్'హాఖ్‌ను అనుగ్రహించాము. మరియు వారి సంతతిలో కొందరు సజ్జనులు ఉండేవారు మరికొందరు తమకు తాము స్పష్టంగా అన్యాయం చేసుకున్నవారు కూడా ఉన్నారు.[32]

وَبٰرَكْنَا عَلَيْهِ وَعَلٰٓى اِسْحٰقَ ؕ وَمِنْ ذُرِّيَّتِهِمَا مُحْسِنٌ وَّظَالِمٌ لِّنَفْسِهٖ مُبِيْنٌ ﴿١١٣﴾

114. మరియు వాస్తవానికి, మేము మూసా మరియు హారూన్‌లను అనుగ్రహించాము.

وَلَقَدْ مَنَنَّا عَلٰى مُوْسٰى وَهٰرُوْنَ ﴿١١٤﴾

115. మరియు మేము వారిద్దరిని మరియు వారి జాతివారిని మహావిపత్తునుండి విముక్తి కలిగించాము.

وَنَجَّيْنٰهُمَا وَقَوْمَهُمَا مِنَ الْكَرْبِ الْعَظِيْمِ ﴿١١٥﴾

116. మరియు మేము వారికి సహాయం చేశాము, కాబట్టి వారు విజయం పొందిన వారయ్యారు.

وَنَصَرْنٰهُمْ فَكَانُوْا هُمُ الْغٰلِبِيْنَ ﴿١١٦﴾

117. మరియు వారిద్దరికి (మంచిచెడులను) స్పష్టపరిచే గ్రంథాన్ని ప్రసాదించాము.[33]

وَاٰتَيْنٰهُمَا الْكِتٰبَ الْمُسْتَبِيْنَ ﴿١١٧﴾

శుభవార్త ఇవ్వబడుతోంది. దీనితో స్పష్టమయ్యేది ఏమిటంటే జి'బ్'హ్ చేయబడిన కుమారుడు ఇస్మాయీల్ ('అ.స.) మాత్రమే. అప్పుడతను('అ.స.)ను ఇబ్రాహీమ్ ('అ.స.) యొక్క ఏకైక పుత్రుడు. (చూడండి, ఇబ్నె-కసీ'ర్ మరియు ఫ'త్హ్ అల్-ఖదీర్).

32. అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞతో, ఇ'స్హాఖ్ ('అ.స.) పుట్టకముందే, ఇబ్రాహీమ్ ('అ.స.) తన రెండవ భార్య హాజర్ మరియు ఆమె కుమారుడు ఇస్మా'యీల్ ('అలైహిమ్ స.)లను మక్కాలో వదిలారు. ఇస్మా'యీల్ ('అ.స.) అక్కడ జుర్హుమ్ అనే 'అరబ్బ తెగ స్త్రీతో వివాహం చేసుకొని అక్కడేనివసిస్తూ 'అరబ్బులలో కలిసిపోయి 'అరబ్బ అయిపోయారు. అతని వంశంలో నుండి కేవలం ము'హమ్మద్ ('స'అస) మాత్రమే ప్రవక్తగా ఎన్నుకోబడ్డారు.
ఇక ఇ'స్హాఖ్ ('అ.స.) కుమారుడు య'అఖూబ్ ('అస). అతని మరొకపేరు ఇస్రాయీ'ల్. అదే పేరుతో అతని కుటుంబం వారు బనీ ఇస్రాయీ'ల్ అనబడ్డారు. అతనికి 12 మంది కుమారులు ప్రతి కుమారుని సంతతి నుండి ఒక బనీ ఇస్రాయీ'ల్ తెగ ఏర్పడింది. యూసుఫ్ ('అ.స.) ఆ పన్నెండు కుమారులలో ఒకరు. బనీ ఇస్రాయీ'ల్ సంతతిలో నుండి చాలమంది ప్రవక్తలు వచ్చారు. మూసా మరియు 'ఈసా ('అలైహిమ్ స.)లు కూడా వారి సంతతిలోని వారే!
ఈ రెండు ప్రవక్తల సంతతిలో మంచివారు పుట్టారు. ముష్రికులు కూడా పుట్టారు. కావున కేవలం తండ్రి తాతలు పుణ్యపురుషులు అయినంత మాత్రాన సంతానంలో అందరూ పుణ్యవంతులవటం తప్పనిసరి కాదు!

33. చూడండి, 5:44.

وَهَدَيْنٰهُمَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ﴿١١٨﴾

118. మరియు వారిద్దరికి ఋజుమార్గం వైపునకు మార్గదర్శకత్వంచేశాము.

وَتَرَكْنَا عَلَيْهِمَا فِي الْاٰخِرِيْنَ ﴿١١٩﴾

119. మరియు తరువాత తరాలవారిలో వారిద్దరిని గురించి మంచి కీర్తిని నిలిపాము.

سَلٰمٌ عَلٰى مُوْسٰى وَهٰرُوْنَ ﴿١٢٠﴾

120. "మూసా మరియు హారూన్ లకు శాంతి కలుగు గాక (సలాం)!"

اِنَّا كَذٰلِكَ نَجْزِي الْمُحْسِنِيْنَ ﴿١٢١﴾

121. నిశ్చయంగా, ఈ విధంగా మేము సజ్జనులకు ప్రతిఫలమిస్తాము.

اِنَّهُمَا مِنْ عِبَادِنَا الْمُؤْمِنِيْنَ ﴿١٢٢﴾

122. నిశ్చయంగా, వారిద్దరూ, విశ్వాసులైన మా దాసులలోని వారు.

وَاِنَّ اِلْيَاسَ لَمِنَ الْمُرْسَلِيْنَ ﴿١٢٣﴾

123. మరియు నిశ్చయంగా, ఇల్యాస్ కూడా మా సందేశహరులలో ఒకడు.[34]

اِذْ قَالَ لِقَوْمِهٖٓ اَلَا تَتَّقُوْنَ ﴿١٢٤﴾

124. అతను తన జాతివారితో ఇలా అన్నప్పుడు: "ఏమీ? మీకు దైవభీతి లేదా?

اَتَدْعُوْنَ بَعْلًا وَّتَذَرُوْنَ اَحْسَنَ الْخٰلِقِيْنَ ﴿١٢٥﴾

125. "ఏమీ? మీరు బ'అల్[35] (అనే విగ్రహాన్ని) ఆరాధిస్తూ సర్వోత్తముడైన సృష్టి కర్తను వదలిపెడుతున్నారా?

اللّٰهَ رَبَّكُمْ وَرَبَّ اٰبَآئِكُمُ الْاَوَّلِيْنَ ﴿١٢٦﴾

126. "అల్లాహ్‌యే మీ ప్రభువు! మరియు మీపూర్వీకులైనమీతాతముత్తాతల ప్రభువుకదా?"

فَكَذَّبُوْهُ فَاِنَّهُمْ لَمُحْضَرُوْنَ ﴿١٢٧﴾

127. కాని వారు అతనిని (ఇల్యాస్‌ను) అసత్యవాదుడని తిరస్కరించారు, కాబట్టి వారు తప్పకుండా (శిక్ష కొరకు) హాజరు చేయబడతారు.

---

34. ఇల్యాస్ (Elijah) ('అ.స.) హారూన్ ('అ.స.) సంతతికి చెందిన వారు. అతని నివాసం బఅల్‌బక్ నగరం. ఇల్యాస్ (ఏలియా) హిబ్రూ (యూదుల) ప్రవక్త. ఇతను ఫలస్తీన్ ఉత్తర భాగంలో అహబ్ మరియు అహాజియా రాజుల కాలంలో ఉన్నారు, (దాదాపు క్రీ. శకానికి 9 సంవత్సరాలకు ముందు) ఇతని తరువాత అల్-యస'అ (Elisha, 'అ.స.) ప్రవక్తగా వచ్చారు.

35. ఇల్యాస్ (Elijah 'అ.స.) కాలపు ముష్రికులు బ'అల్ అనే విగ్రహాన్ని పూజించేవారు.

128. ఎన్నుకోబడిన అల్లాహ్ దాసులు తప్ప!

إِلَّا عِبَادَ اللَّهِ الْمُخْلَصِينَ ١٢٨

129. తరువాత వచ్చే తరాలలో అతని కీర్తిని (పేరు ప్రతిష్ఠలను) నిలిపాము.

وَتَرَكْنَا عَلَيْهِ فِي الْآخِرِينَ ١٢٩

130. "ఇల్ యాసీన్‌కు[36] శాంతి కలుగు గాక (సలాం)!"

سَلَامٌ عَلَىٰ إِلْ يَاسِينَ ١٣٠

131. నిశ్చయంగా, సజ్జనులకు మేము ఈ విధంగా ప్రతిఫలమిస్తాము.

إِنَّا كَذَٰلِكَ نَجْزِي الْمُحْسِنِينَ ١٣١

132. నిశ్చయంగా, అతను విశ్వాసులైన మా దాసులలోని వాడు.[37]

إِنَّهُ مِنْ عِبَادِنَا الْمُؤْمِنِينَ ١٣٢

133. మరియు నిశ్చయంగా, లూ'త్ కూడా మేము పంపిన సందేశహరులలో ఒకడు.[38]

وَإِنَّ لُوطًا لَمِنَ الْمُرْسَلِينَ ١٣٣

134. ఎప్పుడైతే మేము అతనిని మరియు అతని కుటుంబంవారినందరిని రక్షించామో -

إِذْ نَجَّيْنَاهُ وَأَهْلَهُ أَجْمَعِينَ ١٣٤

135. ముసలామె (అతని భార్య) తప్ప! ఆమె వెనుక ఉండిపోయే వారిలో చేరి పోయింది.[39]

إِلَّا عَجُوزًا فِي الْغَابِرِينَ ١٣٥

136. ఆ తరువాత మిగతా వారినందరినీ నిర్మూలించాము.

ثُمَّ دَمَّرْنَا الْآخَرِينَ ١٣٦

---

36. ఇల్-యాసీన్ (Elias), ఇల్యాస్ (Elijah) 'అ.స. పేరు యొక్క మరొక విధమైన ఉచ్ఛరణ. ఏవిధంగానైతే తూర్ సీనా, యొక్క మరొక పేరు 'తూర్-సీనీన్ ఉందో!

37. ఖుర్ఆన్‌లో ఇతర ప్రవక్తల ప్రస్తావన వచ్చినపుడు, వారిని: 'విశ్వాసులు' అని పేర్కొనబడింది. దీని ద్వారా తెలిసేది ఏమిటంటే, ప్రవక్తల అందరి ధర్మం ఏకదైవ సిద్ధాంతం ఇస్లాం. వారు అందరూ విశ్వాసం అంటే అల్లాహ్ (సు.తా.)కు విధేయులై ఉండాలనీ, అల్లాహ్ (సు.తా.) తప్ప ఇతరులను ఆరాధించరాదని బోధించారు.

38. లూ'త్ ('అ.స.) గాథ కొరకు, చూడండి, **7:80-84** మరియు **11:69-83**.

39. ఆమె లూ'త్ ('అ.స.) భార్య అవిశ్వాసులలో చేరిపోయి వెనుక ఉండిపోయింది. చూడండి, **7:83** మరియు **11:81**.

137. మరియు వాస్తవానికి, మీరిప్పుడు వారి (శిథిల) ప్రాంతాల మీదుగా ఉదయపు వేళ్ళలో ప్రయాణిస్తూ ఉంటారు;[40]

وَإِنَّكُمْ لَتَمُرُّونَ عَلَيْهِم مُّصْبِحِينَ ﴿١٣٧﴾

138. మరియు రాత్రులలో కూడా! అయినా మీరు అర్థం చేసుకోలేరా?

وَبِاللَّيْلِ ۚ أَفَلَا تَعْقِلُونَ ﴿١٣٨﴾

139. మరియు నిశ్చయంగా, యూనుస్[41] కూడా మేము పంపిన సందేశహరులలోని వాడు.

وَإِنَّ يُونُسَ لَمِنَ الْمُرْسَلِينَ ﴿١٣٩﴾

140. అతను నిండు పడవవైపుకు పరిగెత్తినప్పుడు;[42]

إِذْ أَبَقَ إِلَى الْفُلْكِ الْمَشْحُونِ ﴿١٤٠﴾

141. అక్కడ చీటీలలో పాల్గొన్నాడు, కాని ఓడిపోయాడు.

فَسَاهَمَ فَكَانَ مِنَ الْمُدْحَضِينَ ﴿١٤١﴾

142. ఆ పిదప అతనిని ఒక పెద్దచేప మ్రింగింది; ఎందుకంటే అతను నిందార్హుడు.[43]

فَالْتَقَمَهُ الْحُوتُ وَهُوَ مُلِيمٌ ﴿١٤٢﴾

143. అప్పుడతను, (అల్లాహ్) పవిత్రతను కొనియాడే వారిలోనివాడు కాకపోయినట్లైతే![44]

فَلَوْلَا أَنَّهُ كَانَ مِنَ الْمُسَبِّحِينَ ﴿١٤٣﴾

144. దాని (చేప) కడుపులో పునరుత్థాన దినం వరకు ఉండిపోయే వాడు. (1/2)

لَلَبِثَ فِي بَطْنِهِ إِلَىٰ يَوْمِ يُبْعَثُونَ ﴿١٤٤﴾

---

40. చూడండి, **15:76**. మక్కా సిరియా మార్గంలో ఈ నగరాలు సోడోమ్ మరియు గొమర్రాహ్‌లు ఇప్పటి మృతసముద్రం ప్రాంతంలో ఉండేవి.

41. యూనుస్ ('అ.స.) బైబిల్‌లో యోనా (Jonah)గా పేర్కొనబడ్డారు.

42. అబఖ: అంటే, to escape, ఒక బానిస తన స్వామిని విడిచి పారిపోవటం. యూనుస్ ('అ.స.) తన స్వామి, అల్లాహ్ (సు.తా.) అనుమతి లేనిదే తన ప్రజలను విడిచి పారిపోయారు.

43. యూనుస్ ('అ.స.) ఇరాఖ్ ప్రాంతంలో నైనవా (ఇప్పటి మో'సల్) నగరానికి ప్రవక్తగా పంపబడ్డారు. అక్కడి రాజు ఒక లక్ష బనీ ఇస్రాయీల్ సంతతి వారిని బందీలుగా చేసుకున్నాడు. వారి మార్గదర్శకత్వానికి అల్లాహ్ (సు.తా.), యూనుస్ ('అ.స.)ను పంపాడు. కాని వారు అతనిని విశ్వసించలేదు. అతను వారిని అల్లాహ్(సు.తా.)శిక్ష రానున్నదనీ భయపెట్టారు. ఆ శిక్ష రాకముందే అల్లాహ్ (సు.తా.) అనుమతి లేకుండానే అతను అక్కడి నుండి పారిపోయి నావ ఎక్కారు. నావ బరువుతో మునిగి పోతుండగా, అక్కడ చీటీలు వేశారు. దానిలో అతని పేరు రాగా అతను సముద్రంలోకి దూకారు. అతనిని ఒక పెద్ద చేప మ్రింగింది. చేప కడుపులో అతను అల్లాహ్ (సు.తా.)ను వేడుకున్నారు. అప్పుడతను బయట వేయబడ్డారు. ఇంకా చూడండి, **68:48**.

44. అతని ప్రార్థన కోసం చూడండి, **21:87**.

145. * ఆ పిదప మేము అతనిని అనారోగ్యస్థితిలో, ఒక దిగంబర మైదానంలో పడవేశాము.

فَنَبَذْنَٰهُ بِٱلْعَرَآءِ وَهُوَ سَقِيمٌ ١٤٥

146. మరియు అతనిపై ఒక ఆనపజాతి తీగను మొలిపించాము.[45]

وَأَنۢبَتْنَا عَلَيْهِ شَجَرَةً مِّن يَقْطِينٍ ١٤٦

147. మరియుఅతనిని ఒకలక్ష లేదాఅంత కంటే ఎక్కువమంది(ప్రజల)వద్దకు పంపాము.

وَأَرْسَلْنَٰهُ إِلَىٰ مِا۟ئَةِ أَلْفٍ أَوْ يَزِيدُونَ ١٤٧

148. వారు విశ్వసించారు, కావున మేము ఒక నిర్ణీత కాలంవరకు వారిని సుఖసంతోషాలు అనుభవించనిచ్చాము.[46]

فَـَٔامَنُوا۟ فَمَتَّعْنَٰهُمْ إِلَىٰ حِينٍ ١٤٨

149. అయితే వారిని ఇలా అడుగు: "ఏమీ? నీ ప్రభువుకైతే కుమార్తెలు మరియు వారికొరకు కుమారులా?"[47]

فَٱسْتَفْتِهِمْ أَلِرَبِّكَ ٱلْبَنَاتُ وَلَهُمُ ٱلْبَنُونَ ١٤٩

150. "లేక మేము దేవదూతలను స్త్రీలుగా పుట్టించామా? మరియు వారు దానికి సాక్షులా?"[48]

أَمْ خَلَقْنَا ٱلْمَلَٰٓئِكَةَ إِنَٰثًا وَهُمْ شَٰهِدُونَ ١٥٠

151. అలాకాదు! నిశ్చయంగా, వారు (ఖురైషులు) తమ బూటకపు నమ్మకాల ఆధారంగా అంటున్నారు:

أَلَآ إِنَّهُم مِّنْ إِفْكِهِمْ لَيَقُولُونَ ١٥١

152. "అల్లాహ్‌కు సంతానముంది!" అని. మరియు వారు నిశ్చయంగా, అబద్ధాలాడు తున్నారు!

وَلَدَ ٱللَّهُ وَإِنَّهُمْ لَكَٰذِبُونَ ١٥٢

153. ఆయన (అల్లాహ్) కుమార్తెలను - కుమారులకు బదులుగా - ఎన్నుకున్నాడా?[49]

أَصْطَفَى ٱلْبَنَاتِ عَلَى ٱلْبَنِينَ ١٥٣

---

45. యఖ్‌తీనున్: Gourd plant, ఆనపజాతి తీగ. అల్లాహ్ (సు.తా.) యూనుస్ ('అ.స.)ను ఏ చెట్టు చేమ లేని మైదానంలో పడవేసిన తరువాత అతని సహాయానికి ఒక ఆనప తీగను పుట్టించాడు. అదే విధంగా అల్లాహ్ (సు.తా.) కోరితే ఒక అవిశ్వాసిని విశ్వాసిగా మార్చవచ్చు! ఎప్పుడైతే అతడు హృదయపూర్వకంగా వేడుకుంటాడో.

46. వారు విశ్వసించిన వివరాల కోసం చూడండి, **10:98**.

47. చూడండి **16:57-59**.

48. వారు దైవదూతలలో స్త్రీలలో ఉండే లక్షణాలు ఏవైనా చూశారా? లేక మేము దేవదూతలను పుట్టించినప్పుడు వారు అక్కడ ఉన్నారా? వారిని స్త్రీలుగా పరిగణించటానికి?

49. చూడండి, **6:100, 17:40, 53:19-22**.

154. మీ కేమయింది? మీరెలాంటి నిర్ణయాలు చేస్తున్నారు?

مَا لَكُمْ كَيْفَ تَحْكُمُونَ ١٥٤

155. ఏమీ? మీరు గ్రహించలేరా?

أَفَلَا تَذَكَّرُونَ ١٥٥

156. లేక! మీవద్ద ఏదైనా స్పష్టమైన ప్రమాణం ఉందా?

أَمْ لَكُمْ سُلْطَانٌ مُّبِينٌ ١٥٦

157. మీరు సత్యవంతులే అయితే మీ గ్రంథాన్ని తీసుకురండి!

فَأْتُوا بِكِتَابِكُمْ إِن كُنتُمْ صَادِقِينَ ١٥٧

158. మరియు వారు, ఆయన (అల్లాహ్) మరియు జిన్నాతుల మధ్య బంధుత్వం కల్పించారు.[50] కాని వాస్తవానికి జిన్నాతులకు తెలుసు, తాము ఆయన (అల్లాహ్) ముందు (లెక్కకొరకు) హాజరుచేయబడతామని.

وَجَعَلُوا بَيْنَهُ وَبَيْنَ الْجِنَّةِ نَسَبًا ۚ وَلَقَدْ عَلِمَتِ الْجِنَّةُ إِنَّهُمْ لَمُحْضَرُونَ ١٥٨

159. వారు కల్పించే విషయాలకు అల్లాహ్ అతీతుడు (పరమపవిత్రుడు)![51]

سُبْحَانَ اللَّهِ عَمَّا يَصِفُونَ ١٥٩

160. ఎన్నుకోబడిన అల్లాహ్‌దాసులుతప్ప!

إِلَّا عِبَادَ اللَّهِ الْمُخْلَصِينَ ١٦٠

161. ఇక నిశ్చయంగా, మీరు మరియు మీ ఆరాధ్య దైవాలు (కలిసి),

فَإِنَّكُمْ وَمَا تَعْبُدُونَ ١٦١

162. ఎవ్వడినీ కూడా, దుష్టకార్యాలు చేయటానికి పురికొలుపలేరు,

مَا أَنتُمْ عَلَيْهِ بِفَاتِنِينَ ١٦٢

163. భగభగ మండే నరకాగ్నిలో కాలి పోనున్నవాడిని తప్ప!

إِلَّا مَنْ هُوَ صَالِ الْجَحِيمِ ١٦٣

164. (దైవదూతలు ఇలా అంటారు): "మరియు మాలో ఒక్కడు కూడా తన స్థానం నియమింపబడకుండా లేదు.

وَمَا مِنَّا إِلَّا لَهُ مَقَامٌ مَّعْلُومٌ ١٦٤

---

50. ముష్రికుల కల్పన ఏమిటంటే అల్లాహ్ (సు.తా.) జిన్నాతులతో వివాహసంబంధం ఏర్పరచుకున్నాడు, దానితో ఆడపిల్లలు పుట్టారు, వారే దైవదూతలు అని, ఇది అసత్యం. జిన్నున్: అంటే మానవ ఇంద్రియాలకు అగోచర ప్రాణి.

51. చూడండి, 2:32, 6:100.

165. మరియు నిశ్చయంగా, మేము కూడా (ఆయనను ప్రార్థించటానికి) వరుసలు దీరి నిలుచుంటాము.

وَّاِنَّا لَنَحْنُ الصَّآفُّوْنَ ۚ ﴿١٦٥﴾

166. మరియు నిశ్చయంగా, మేముకూడా ఆయన పవిత్రతను కొనియాడేవారమే![52]

وَاِنَّا لَنَحْنُ الْمُسَبِّحُوْنَ ﴿١٦٦﴾

167. మరియు (సత్యతిరస్కారులు) ఇలా అంటూ ఉండేవారు:

وَاِنْ كَانُوْا لَيَقُوْلُوْنَ ۙ ﴿١٦٧﴾

168. "ఒకవేళ మా పూర్వీకుల నుండి మాకు ఇలాంటి బోధన లభించిఉంటే!

لَوْ اَنَّ عِنْدَنَا ذِكْرًا مِّنَ الْاَوَّلِيْنَ ۙ ﴿١٦٨﴾

169. "మేము కూడా, అల్లాహ్ యొక్క ఎన్నుకున్న, భక్తులమై ఉండేవారము!"

لَكُنَّا عِبَادَ اللّٰهِ الْمُخْلَصِيْنَ ﴿١٦٩﴾

170. కాని, వారిప్పుడు దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) తిరస్కరిస్తున్నారు. ఇక త్వరలోనే వారు తెలుసుకుంటారు!

فَكَفَرُوْا بِهٖ فَسَوْفَ يَعْلَمُوْنَ ﴿١٧٠﴾

171. మరియు వాస్తవానికి మా దాసులైన, మేము పంపిన సందేశహరుల విషయంలో మా నిర్ణయం జరిగింది;

وَلَقَدْ سَبَقَتْ كَلِمَتُنَا لِعِبَادِنَا الْمُرْسَلِيْنَ ۚۖ ﴿١٧١﴾

172. నిశ్చయంగా, వారు సహాయం (విజయం) పొందుతారని!

اِنَّهُمْ لَهُمُ الْمَنْصُوْرُوْنَ ۖ ﴿١٧٢﴾

173. మరియు నిశ్చయంగా, మా సైనికులే తప్పక విజయం పొందుతారని![53]

وَاِنَّ جُنْدَنَا لَهُمُ الْغٰلِبُوْنَ ﴿١٧٣﴾

174. కావున నీవు వారిని (సత్య తిరస్కారులను) కొంతకాలం వదలిపెట్టు.

فَتَوَلَّ عَنْهُمْ حَتّٰى حِيْنٍ ۙ ﴿١٧٤﴾

175. మరియు వారిని చూస్తూఉండు. ఇక త్వరలోనే వారు కూడా (తమ పర్యవసానాన్ని) చూడగలరు!

وَّاَبْصِرْهُمْ فَسَوْفَ يُبْصِرُوْنَ ﴿١٧٥﴾

---

52. అంటే దైవదూతలు కూడా అల్లాహ్(సు.తా.) సృష్టించిన ఆయన దాసులు. ఎల్లప్పుడు వారు కూడా అల్లాహ్ (సు.తా.)ను స్తుతిస్తూ ఉంటారు. ఆయన ఆజ్ఞా పాలన చేస్తూ ఉంటారు. ముష్రికులు భావించినట్లు వారు అల్లాహ్ (సు.తా.) కూతుళ్ళు కారు.

53. చూడండి, 37:179, 58:21.

***

176. ఏమీ? వారు మా శిక్ష కొరకు తొందరపెడుతున్నారా?

أَفَبِعَذَابِنَا يَسْتَعْجِلُونَ ﴿١٧٦﴾

177. కాని, అది వారి ఇంటి ప్రాంగణంలో దిగినప్పుడు, హెచ్చరించబడిన వారికి అది దుర్భరమైన ఉదయం కాగలదు!

فَإِذَا نَزَلَ بِسَاحَتِهِمْ فَسَاءَ صَبَاحُ الْمُنذَرِينَ ﴿١٧٧﴾

178. కావున నీవు ప్రస్తుతానికి వారిని వదలిపెట్టు;

وَتَوَلَّ عَنْهُمْ حَتَّىٰ حِينٍ ﴿١٧٨﴾

179. మరియు చూస్తూఉండు. ఇక త్వరలోనే వారు కూడా (తమ పర్యవసానాన్ని) చూడగలరు!

وَأَبْصِرْ فَسَوْفَ يُبْصِرُونَ ﴿١٧٩﴾

180. నీ ప్రభువు సర్వలోపాలకు అతీతుడు; సర్వశక్తిమంతుడైన ప్రభువు, వారి కల్పనలకు అతీతుడు.

سُبْحَانَ رَبِّكَ رَبِّ الْعِزَّةِ عَمَّا يَصِفُونَ ﴿١٨٠﴾

181. మరియు సందేశహరులందరికి శాంతి కలుగు గాక (సలాం)!

وَسَلَامٌ عَلَى الْمُرْسَلِينَ ﴿١٨١﴾

182. మరియు సర్వస్తోత్రాలకు అర్హుడైన అల్లాహ్‌యే సమస్తలోకాలకు ప్రభువు!

وَالْحَمْدُ لِلَّهِ رَبِّ الْعَالَمِينَ ﴿١٨٢﴾

*****

38. సూరహ్ 'సాద్

سُورَةُ صٓ

'సాద్: ఈ సూరహ్ పేరు మొదటి ఆయత్‌లోని అక్షరంతో పెట్టబడింది. ఈ సూరహ్ ప్రవక్తృత్వం లభించిన నాలుగైదు సంవత్సరాల తరువాత అవతరింపజేయబడింది. దైవమార్గదర్శకత్వం గురించి ఇందులో వివరించబడింది. ఈ అనుక్రమంలో ఇది ఐదవది. మక్కాలో అవతరింపజేయబడిన ఈ సూరహ్‌లో **88** ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ ○

1. 'సాద్. మరియు హితబోధతో నిండివున్న ఈ ఖుర్ఆన్ సాక్షిగా!

صٓ وَالْقُرْآنِ ذِي الذِّكْرِ ١

2. వాస్తవానికి, సత్యాన్ని తిరస్కరించిన వారు అహంకారంలో మరియు విరోధంలో పడివున్నారు.

بَلِ الَّذِينَ كَفَرُوا فِي عِزَّةٍ وَشِقَاقٍ ٢

3. వారికి పూర్వం గతించిన ఎన్నో తరాలను మేము నాశనంచేశాము. అప్పుడు వారు మొరపెట్టుకోసాగారు; కాని అప్పుడు వారికి దానినుండి తప్పించుకునే సమయం లేకపోయింది!

كَمْ أَهْلَكْنَا مِن قَبْلِهِم مِّن قَرْنٍ فَنَادَوا وَّلَاتَ حِينَ مَنَاصٍ ٣

4. మరియు వారిని హెచ్చరించేవాడు, తమలోనుంచే రావటం చూసి వారు ఆశ్చర్యపడ్డారు! మరియు సత్యతిరస్కారులు ఇలా అన్నారు: "ఇతడు మాంత్రికుడు, అసత్యవాది.

وَعَجِبُوا أَن جَاءَهُم مُّنذِرٌ مِّنْهُمْ ۖ وَقَالَ الْكَافِرُونَ هَٰذَا سَاحِرٌ كَذَّابٌ ٤

5. "ఏమీ? ఇతను (ఈ ప్రవక్త) దైవాలందరినీ, ఒకే ఆరాధ్యదైవంగా చేశాడా? నిశ్చయంగా ఇది ఎంతో విచిత్రమైన విషయం!"

أَجَعَلَ الْآلِهَةَ إِلَٰهًا وَاحِدًا ۖ إِنَّ هَٰذَا لَشَيْءٌ عُجَابٌ ٥

6. మరియు వారి నాయకులు ఇలా అనసాగారు: "పదండి! మీరు మీ దైవాల (ఆరాధన) మీద స్థిరంగాఉండండి." నిశ్చయంగా, ఇందులో (మీకు విరుద్ధంగా) ఏదో ఉద్దేశింపబడి ఉంది!

وَانطَلَقَ الْمَلَأُ مِنْهُمْ أَنِ امْشُوا وَاصْبِرُوا عَلَىٰ آلِهَتِكُمْ ۖ إِنَّ هَٰذَا لَشَيْءٌ يُرَادُ ٦

مَا سَمِعْنَا بِهٰذَا فِي الْمِلَّةِ الْاٰخِرَةِ ۚ إِنْ هٰذَا إِلَّا اخْتِلَاقٌ ۝٧

7. ''ఇలాంటి విషయాన్ని మేము ఇటీవలి కాలపు మతంలో వినిఉండలేదు. ఇది కేవలం కల్పన మాత్రమే!

ءَاُنْزِلَ عَلَيْهِ الذِّكْرُ مِنْ بَيْنِنَا ۚ بَلْ هُمْ فِي شَكٍّ مِّنْ ذِكْرِي ۚ بَلْ لَّمَّا يَذُوْقُوْا عَذَابِ ۝٨

8. ''ఏమీ? మా అందరిలోనూ, కేవలం ఇతనిపైననే, ఈ హితబోధ అవతరింపజేయ బడిందా?''[1] వాస్తవానికి వారు నా హితబోధను గురించి సంశయంలో పడివున్నారు.[2] అలాకాదు, వారు ఇంకా (నా) శిక్షను రుచిచూడలేదు!

اَمْ عِنْدَهُمْ خَزَآئِنُ رَحْمَةِ رَبِّكَ الْعَزِيْزِ الْوَهَّابِ ۝٩

9. లేక వారి దగ్గర సర్వశక్తుడు, సర్వప్రదుడు[3] అయిన నీ ప్రభువు యొక్క కారుణ్యనిధులు ఉన్నాయా?

اَمْ لَهُمْ مُّلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَمَا بَيْنَهُمَا ۟ فَلْيَرْتَقُوْا فِي الْاَسْبَابِ ۝١٠

10. లేక! ఆకాశాలు మరియు భూమి మరియు వాటి మధ్య ఉన్న సమస్తం మీద వారికి సామ్రాజ్యాధిపత్యం ఉందా? అలా అయితే వారిని తమ సాధనాలతో పైకి (ఆకాశంలోకి) ఎక్కమను!

جُنْدٌ مَّا هُنَالِكَ مَهْزُوْمٌ مِّنَ الْاَحْزَابِ ۝١١

11. ఇంతకు ముందు ఓడించబడిన సైన్యాలవలే, ఒక వర్గం వీరిది కూడా ఉంటుంది!

كَذَّبَتْ قَبْلَهُمْ قَوْمُ نُوْحٍ وَّعَادٌ وَّفِرْعَوْنُ ذُو الْاَوْتَادِ ۝١٢

12. వీరికి పూర్వం నూ'హ్ మరియు 'ఆద్ (జాతి) వారు మరియు మేకుల ఫిర్'ఔన్ జాతులవారు సత్యాన్ని తిరస్కరించారు;

وَثَمُوْدُ وَقَوْمُ لُوْطٍ وَّاَصْحٰبُ لْـَٔيْكَةِ ۭ اُولٰٓئِكَ الْاَحْزَابُ ۝١٣

13. మరియు, స'మూద్ మరియు లూ'త్ జాతుల వారు మరియు అయ్'కహ్ (మద్'యన్)[4] వాసులు అందరూ ఇలాంటి వర్గాలకు చెందినవారే.

اِنْ كُلٌّ اِلَّا كَذَّبَ الرُّسُلَ فَحَقَّ عِقَابِ ۝١٤

14. ఇక వీరిలో ఏ ఒక్కరూ ప్రవక్తలను అసత్యవాదులని తిరస్కరించకుండా ఉండ లేదు, కావున నా శిక్ష అనివార్యమయ్యింది.

---

1. చూడండి, **43:31-32**.

2. వారు సంశయంలో పడింది ము'హమ్మద్ ('స'అస) అసత్యవాది అని కాదు. అతను బోధించే ధర్మం వారి దైవాలను వదలి, అగోచరుడైన ఏకైక దైవం అల్లాహ్ (సు.తా.)ను ఆరాధించమని చెప్పడం.

3. అల్-వహ్హాబ్ (**17**): ***Bestower,*** సర్వప్రదుడు. సర్వవర ప్రదాత, పరమదాత. చూడండి, **3:8**.

4. అయ్'కహ్ వాసుల గాథ కొరకు చూడండి, **26:176**.

15. మరియు వీరందరూ కేవలం ఒక గర్జన ('సయ్'హా)[5] కొరకు మాత్రమే ఎదురు చూస్తున్నారు, దానికి ఎలాంటి నిలుపుదల ఉండదు.

وَمَا يَنظُرُ هَٰٓؤُلَآءِ إِلَّا صَيۡحَةٗ وَٰحِدَةٗ مَّا لَهَا مِن فَوَاقٖ ١٥

16. మరియు వారు: "ఓ మా ప్రభూ! లెక్క దినానికి ముందే మా భాగం మాకు తొందరగా ఇచ్చివెయ్యి."[6] అని అంటారు.

وَقَالُواْ رَبَّنَا عَجِّل لَّنَا قِطَّنَا قَبۡلَ يَوۡمِ ٱلۡحِسَابِ ١٦

17. (ఓ ము'హమ్మద్!) వారి మాటల యెడల నీవు సహనంవహించు మరియు బలవంతుడైన, మా దాసుడు దావూద్‌ను జ్ఞాపకం చేసుకో.[7] నిశ్చయంగా, అతను ఎల్లప్పుడూ పశ్చాత్తాపంతో (అల్లాహ్ వైపునకు) మరలుతూ ఉండేవాడు.

ٱصۡبِرۡ عَلَىٰ مَا يَقُولُونَ وَٱذۡكُرۡ عَبۡدَنَا دَاوُۥدَ ذَا ٱلۡأَيۡدِۖ إِنَّهُۥٓ أَوَّابٌ ١٧

18. నిశ్చయంగా, మేము పర్వతాలను అతనితోబాటు సాయంత్రం మరియు ఉదయం మా పవిత్రతను కొనియాడుతూ ఉండేటట్లు చేశాము.

إِنَّا سَخَّرۡنَا ٱلۡجِبَالَ مَعَهُۥ يُسَبِّحۡنَ بِٱلۡعَشِيِّ وَٱلۡإِشۡرَاقِ ١٨

19. మరియు పక్షులు కూడా గుమికూడేవి. అంతా కలసి ఆయన (అల్లాహ్) వైపుకు మరలేవారు.

وَٱلطَّيۡرَ مَحۡشُورَةٗۖ كُلّٞ لَّهُۥٓ أَوَّابٞ ١٩

20. మరియు మేము అతని సామ్రాజ్యాన్ని పటిష్ఠపరిచాము మరియు మేము అతనికి వివేకాన్ని మరియు తిరుగులేని తీర్పు చేయడంలో, నేర్పరితనాన్ని ప్రసాదించాము. **(5/8)**

وَشَدَدۡنَا مُلۡكَهُۥ وَءَاتَيۡنَٰهُ ٱلۡحِكۡمَةَ وَفَصۡلَ ٱلۡخِطَابِ ٢٠

---

5. పునరుత్థాన దినమున ఇస్రాఫీల్ ('అ.స.) ఊదే బాకా ధ్వని, అరుపు, ప్రేలుడు గర్జన లేక శబ్దం. ఇంకా చూడండి, **36:49, 53**.

6. అంటే వారు పునరుత్థానదినం గురించి పరిహాసం చేస్తూ: 'ఆ దినం రాకముందే మా భాగపు శిక్ష మాకు ఇవ్వు.' అని అంటున్నారు. చూడండి, **8:32**.

7. అల్లాహ్ (సు.తా.)కు ప్రియమైనవి దావూద్ ('అ.స.) నమా'జ్ మరియు అతని ఉపవాసం. అతను సగం రాత్రి నిద్రపోయే వారు, లేచి మూడోవంతు రాత్రి నమా'జ్ చేసేవారు. అతను రోజు విడిచి రోజు ఉపవాసం ఉండేవారు. అతను యుద్ధరంగాన్ని విడిచి ఎన్నడూ పారిపోలేదు ('స'హీ'హ్ బు'ఖారీ, ముస్లిం).

وَهَلْ أَتَىٰكَ نَبَؤُا۟ ٱلْخَصْمِ إِذْ تَسَوَّرُوا۟ ٱلْمِحْرَابَ ﴿٢١﴾

21. * మరియు తగవులాడుకొని వచ్చిన ఆ ఇద్దరివార్త నీకు చేరిందా?[8] వారు గోడఎక్కి అతని ప్రార్థనాగదిలోకి వచ్చారు.

إِذْ دَخَلُوا۟ عَلَىٰ دَاوُۥدَ فَفَزِعَ مِنْهُمْ ۖ قَالُوا۟ لَا تَخَفْ ۖ
خَصْمَانِ بَغَىٰ بَعْضُنَا عَلَىٰ بَعْضٍ فَٱحْكُم بَيْنَنَا
بِٱلْحَقِّ وَلَا تُشْطِطْ وَٱهْدِنَآ إِلَىٰ سَوَآءِ ٱلصِّرَٰطِ ﴿٢٢﴾

22. వారు దావూద్ వద్దకు వచ్చినపుడు, అతను వారిని చూసి బెదిరిపోయాడు. వారన్నారు: "భయపడకు! మేమిద్దరం ప్రత్యర్థులం, మాలో ఒకడు మరొకనికి అన్యాయం చేశాడు. కావున నీవు మా మధ్య న్యాయంగా తీర్పుచెయ్యి. మరియు నీతిమీరి నడువకు, మాకు సరైనమార్గం వైపునకు మార్గదర్శకత్వం చెయ్యి.

إِنَّ هَٰذَآ أَخِى لَهُۥ تِسْعٌ وَتِسْعُونَ نَعْجَةً وَلِىَ نَعْجَةٌ
وَٰحِدَةٌ فَقَالَ أَكْفِلْنِيهَا وَعَزَّنِى فِى ٱلْخِطَابِ ﴿٢٣﴾

23. "వాస్తవానికి, ఇతడు నా సోదరుడు, ఇతనివద్ద తొంబైతొమ్మిది ఆడగొర్రెలున్నాయి మరియు నా దగ్గర కేవలం ఒకేఒక్క ఆడగొర్రె ఉంది, అయినా ఇతడు అంటున్నాడు: 'దీనిని నాకివ్వు.' మరియు తన మాటల నేర్పుతో నన్ను వశపరచు కుంటున్నాడు."

قَالَ لَقَدْ ظَلَمَكَ بِسُؤَالِ نَعْجَتِكَ إِلَىٰ نِعَاجِهِۦ ۖ وَإِنَّ
كَثِيرًا مِّنَ ٱلْخُلَطَآءِ لَيَبْغِى بَعْضُهُمْ عَلَىٰ بَعْضٍ إِلَّا
ٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ وَقَلِيلٌ مَّا هُمْ ۗ
وَظَنَّ دَاوُۥدُ أَنَّمَا فَتَنَّٰهُ فَٱسْتَغْفَرَ رَبَّهُۥ وَخَرَّ رَاكِعًا
وَأَنَابَ ۩ ﴿٢٤﴾

24. (దావూద్) అన్నాడు: "వాస్తవంగా, నీ ఆడగొర్రెను తనగొర్రెలలో కలుపుకోవటానికి అడిగి, ఇతడు నీపై అన్యాయం చేస్తున్నాడు. మరియు వాస్తవానికి, చాలామంది భాగస్థులు ఒకరికొకరు అన్యాయం చేసుకుంటూ ఉంటారు, విశ్వసించి సత్కార్యాలు చేసేవారు తప్ప! కాని అటువంటివారు కొందరు మాత్రమే!" వాస్తవానికి మేము అతనిని (దావూద్‌ను) పరీక్షిస్తున్నామని అతను అర్థంచేసుకున్నాడు. కాబట్టి తన ప్రభువును క్షమాపణ వేడుకున్నాడు. మరియు సాష్టాంగం (సజ్దా)లో పడిపోయాడు. మరియు పశ్చాత్తాపంతో (అల్లాహ్‌వైపుకు) మరలాడు. ۩

---

8. చాలా మంది వ్యాఖ్యాతల ప్రకారం ఆ ఇద్దరు ప్రత్యర్థులు దైవదూతలు.

25. అప్పుడు మేము అతనిని (ఆ తప్పును) క్షమించాము. మరియు నిశ్చయంగా మా వద్ద అతనికి సాన్నిహిత్యం మరియు మంచి స్థానం కూడా ఉన్నాయి.

فَغَفَرْنَا لَهُ ذَٰلِكَ ۖ وَإِنَّ لَهُ عِندَنَا لَزُلْفَىٰ وَحُسْنَ مَآبٍ ﴿٢٥﴾

26. (మేము అతనితో ఇలా అన్నాము): “ఓ దావూద్! నిశ్చయంగా, మేము నిన్ను భూమిలో ఉత్తరాధికారిగా నియమించాము. కావున నీవు ప్రజల మధ్య న్యాయంగా తీర్పుచెయ్యి మరియు నీ మనోకాంక్షలను అనుసరించకు, ఎందుకంటే అవి నిన్ను అల్లాహ్ మార్గం నుండి తప్పిస్తాయి.” నిశ్చయంగా, ఎవరైతే అల్లాహ్ మార్గంనుండి తప్పిపోతారో, వారికి లెక్క దినమును మరచిపోయిన దాని ఫలితంగా, కఠినమైన శిక్ష పడుతుంది.

يَا دَاوُودُ إِنَّا جَعَلْنَاكَ خَلِيفَةً فِي الْأَرْضِ فَاحْكُم بَيْنَ النَّاسِ بِالْحَقِّ وَلَا تَتَّبِعِ الْهَوَىٰ فَيُضِلَّكَ عَن سَبِيلِ اللَّهِ ۚ إِنَّ الَّذِينَ يَضِلُّونَ عَن سَبِيلِ اللَّهِ لَهُمْ عَذَابٌ شَدِيدٌ بِمَا نَسُوا يَوْمَ الْحِسَابِ ﴿٢٦﴾

27. మరియు మేము ఈ ఆకాశాన్ని మరియు ఈ భూమిని మరియు వాటిమధ్య ఉన్నదాన్నంతా వృథాగా సృష్టించలేదు! ఇది సత్యాన్ని తిరస్కరించిన వారి భ్రమ మాత్రమే.[9] కావున అట్టి సత్యతిరస్కారులకు నరకాగ్ని బాధ పడనున్నది!

وَمَا خَلَقْنَا السَّمَاءَ وَالْأَرْضَ وَمَا بَيْنَهُمَا بَاطِلًا ۚ ذَٰلِكَ ظَنُّ الَّذِينَ كَفَرُوا ۚ فَوَيْلٌ لِّلَّذِينَ كَفَرُوا مِنَ النَّارِ ﴿٢٧﴾

28. ఏమీ? మేము విశ్వసించి, సత్కార్యాలు చేసేవారిని భూమిలో కల్లోలం రేకెత్తించే వారితో సమానులుగా చేస్తామా? లేక మేము దైవభీతి గలవారిని దుష్టులతో సమానులుగా చేస్తామా?[10]

أَمْ نَجْعَلُ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ كَالْمُفْسِدِينَ فِي الْأَرْضِ أَمْ نَجْعَلُ الْمُتَّقِينَ كَالْفُجَّارِ ﴿٢٨﴾

9. చూడండి, 3:191, 10:5.

10. ఇహలోకంలో కొందరు దుర్మార్గులు ఎన్నో సుఖసంతోషాలను అనుభవిస్తూ ఉండవచ్చు. మరియు దైవభీతిగల సద్పురుషులు ఆర్థిక మరియు భౌతిక కష్టాలకు గురికావచ్చు. దీని అర్థం మేమిటంటే అల్లాహ్ (సు.తా.) దగ్గర ప్రతిదాని లెక్క ఉంది కాబట్టి రాబోయే శాశ్వతమైన పరలోక జీవితంలో ప్రతివానికి తన కర్మలకు తగిన ప్రతిఫలం దొరుకుతుంది. ఎవ్వరికీ ఎలాంటి అన్యాయం జరుగదు. అల్లాహ్ (సు.తా.) ప్రతిదానికి ఒక గడువు నియమించిఉన్నాడు.

كِتَٰبٌ أَنزَلْنَٰهُ إِلَيْكَ مُبَٰرَكٌ لِّيَدَّبَّرُوٓا۟ ءَايَٰتِهِۦ
وَلِيَتَذَكَّرَ أُو۟لُوا۟ ٱلْأَلْبَٰبِ ٢٩

29. (ఓ ము'హమ్మద్!) మేము ఎంతో శుభవంతమైన ఈ గ్రంథాన్ని (ఖుర్ఆన్‌ను) నీపై అవతరింపజేశాము. ప్రజలు దీని సూచన (ఆయాత్)లను గురించి యోచించాలని మరియు బుద్ధిమంతులు దీని నుండి హితబోధ గ్రహించాలని.

وَوَهَبْنَا لِدَاوُۥدَ سُلَيْمَٰنَ ۚ نِعْمَ ٱلْعَبْدُ ۖ إِنَّهُۥٓ أَوَّابٌ ٣٠

30. మరియు మేము దావూద్‌కు సులైమాన్‌ను ప్రసాదించాము. అతను ఉత్తమదాసుడు! నిశ్చయంగా, అతను ఎల్లపుడు మావైపునకు పశ్చాత్తాపంతో మరలుతూ ఉండేవాడు.

إِذْ عُرِضَ عَلَيْهِ بِٱلْعَشِىِّ ٱلصَّٰفِنَٰتُ ٱلْجِيَادُ ٣١

31. ఒకరోజు సాయంకాలం అతనిముందు మేలుజాతి, వడిగల గుర్రాలు ప్రవేశపెట్ట బడినప్పుడు;

فَقَالَ إِنِّىٓ أَحْبَبْتُ حُبَّ ٱلْخَيْرِ عَن ذِكْرِ رَبِّى حَتَّىٰ
تَوَارَتْ بِٱلْحِجَابِ ٣٢

32. అతను అన్నాడు: "అయ్యో! వాస్తవంగా నేను నా ప్రభువు స్మరణకు బదులుగా ఈ సంపదను (గుర్రాలను) ప్రేమించాను." చివరకు (సూర్యుడు) కనుమరుగైపోయాడు.

رُدُّوهَا عَلَىَّ ۖ فَطَفِقَ مَسْحًۢا بِٱلسُّوقِ وَٱلْأَعْنَاقِ ٣٣

33. (అతను ఇంకా ఇలా అన్నాడు): "వాటిని నా వద్దకు తిరిగి తీసుకురండి." తరువాత అతను వాటి పిక్కలను మరియు మెడలను నిమరసాగాడు.[11]

وَلَقَدْ فَتَنَّا سُلَيْمَٰنَ وَأَلْقَيْنَا عَلَىٰ كُرْسِيِّهِۦ جَسَدًا ثُمَّ
أَنَابَ ٣٤

34. మరియు వాస్తవానికి మేము సులైమాన్‌ను పరీక్షకు గురిచేశాము మరియు అతని సింహాసనంపై ఒక కళేబరాన్ని[12] పడవేశాము, అప్పుడతను పశ్చాత్తాపంతో మా వైపునకు మరలాడు.

---

11. ఆయత్‌లు 32 మరియు 33 యొక్క ఈ అనువాదం ఇమామ్ ఇబ్నె జరీర్ 'తబరీ వ్యాఖ్యానాన్ని అనుసరించి ఉంది.

12. జసదన్: కళేబరం, దీనిని గురించిన వివరాలు, ఖుర్ఆన్ మరియు 'హదీస్'లలో లేవు. ఒక బు'ఖారీ (ర'హ్మ) 'హదీస్' ప్రకారం: అది వికలాంగుడిగా పుట్టిన అతని కుమారుని శరీరం. నోబుల్ ఖుర్ఆన్ ఈ శబ్దాన్ని షై'తాన్ అని వివరించింది. అల్లాహు ఆలమ్.

35. అతను ఇలా ప్రార్థించాడు: "ఓ నా ప్రభూ! నన్ను క్షమించు, నా తరువాత మరెవ్వరికీ లభించనటువంటి సామ్రాజ్యాన్ని నాకు ప్రసాదించు. నిశ్చయంగా, నీవే సర్వప్రదుడవు!"

قَالَ رَبِّ اغْفِرْ لِي وَهَبْ لِي مُلْكًا لَّا يَنبَغِي لِأَحَدٍ
مِّنۢ بَعْدِيٓ ۖ إِنَّكَ أَنتَ الْوَهَّابُ ﴿٣٥﴾

36. అప్పుడు మేము గాలిని అతనికి వశపరచాము. అది అతనిఆజ్ఞానుసారంగా అతడు కోరినవైపునకు తగినట్లుగా మెల్లగా వీచేది.[13]

فَسَخَّرْنَا لَهُ الرِّيحَ تَجْرِي بِأَمْرِهِۦ رُخَآءً حَيْثُ أَصَابَ ﴿٣٦﴾

37. మరియు షై'తానులలో (జిన్నాతులలో) నుండి కూడా రకరకాల కట్టడాలు నిర్మించే వాటినీమరియుసముద్రంలో మునిగి (ముత్యాలు తీసే) వాటినీ (అతనికి వశపరచి ఉన్నాము).

وَالشَّيَٰطِينَ كُلَّ بَنَّآءٍ وَغَوَّاصٍ ﴿٣٧﴾

38. మరికొన్ని సంకెళ్ళతో బంధింప బడినవి కూడా ఉండేవి.

وَءَاخَرِينَ مُقَرَّنِينَ فِي الْأَصْفَادِ ﴿٣٨﴾

39. (అల్లాహ్ అతనితో అన్నాడు): "ఇది నీకు మా కానుక, కావున నీవు దీనిని (ఇతరులకు) ఇచ్చినా, లేక నీవే ఉంచుకున్నా, నీతో ఎలాంటిలెక్క తీసుకోబడదు."[14]

هَٰذَا عَطَآؤُنَا فَامْنُنْ أَوْ أَمْسِكْ بِغَيْرِ حِسَابٍ ﴿٣٩﴾

40. మరియు నిశ్చయంగా, అతనికి మా సాన్నిహిత్యం మరియు ఉత్తమ గమ్యస్థానం ఉన్నాయి.

وَإِنَّ لَهُۥ عِندَنَا لَزُلْفَىٰ وَحُسْنَ مَـَٔابٍ ﴿٤٠﴾

41. మరియు మా దాసుడు అయ్యూబ్‌ను గురించి ప్రస్తావించు; అతను తన ప్రభువుతో ఇలా మొరపెట్టుకున్నాడు: "నిశ్చయంగా షై'తాన్ నన్ను ఆపదకు మరియు శిక్షకు గురిచేశాడు."[15]

وَاذْكُرْ عَبْدَنَآ أَيُّوبَ إِذْ نَادَىٰ رَبَّهُۥٓ أَنِّي مَسَّنِيَ
الشَّيْطَٰنُ بِنُصْبٍ وَعَذَابٍ ﴿٤١﴾

---

13. చూడండి, **21:81-82** అక్కడ తీవ్రమైన గాలి వీచినట్లు చెప్పబడింది. ఆ తీవ్రమైన గాలి కూడా అల్లాహ్ (సు.తా.) అనుమతితో సులైమాన్ ('అ.స.) ఇచ్ఛానుసారంగా వీచేది.

14. సులైమాన్ ('అ.స.) ప్రార్థన ప్రకారం అతనికి ఒకగొప్ప రాజ్యాధికారం మరియు అతని సంపత్తుల నుండి తన ఇష్టంవచ్చిన వారికి ఇవ్వవచ్చని అనుమతి కూడా ఇవ్వబడింది.

15. అయూబ్ ('అ.స.) యొక్క పరీక్ష కూడా చాలాప్రసిద్ధమైనది. అతను రోగంతో మరియు ధన, సంతాన నష్టంతో పరీక్షించబడ్డారు. అతనితోబాటు కేవలం అతని భార్య మాత్రమే మిగిలింది.

ارۡكُضۡ بِرِجۡلِكَ‌ۚ هٰذَا مُغۡتَسَلٌۢ بَارِدٌ وَّشَرَابٌ ﴿٤٢﴾

42. (మేము అతనితో అన్నాము): "నీ కాలును నేలమీద కొట్టు. అదిగో చల్లని (నీటి చెలిమ)! నీవు స్నానం చేయటానికి మరియు త్రాగుటకూను."

وَوَهَبۡنَا لَهٗۤ اَهۡلَهٗ وَمِثۡلَهُمۡ مَّعَهُمۡ رَحۡمَةً مِّنَّا وَذِكۡرٰى لِاُولِى الۡاَلۡبَابِ ﴿٤٣﴾

43. మరియు మేము అతని కుటుంబం వారిని మరియు వారితోబాటు, వారివంటి వారిని మా కరుణతో అతనికి తిరిగి ఇచ్చాము మరియు బుద్ధిమంతులకు ఇదిఒక హితబోధ.[16]

وَخُذۡ بِيَدِكَ ضِغۡثًا فَاضۡرِبْ بِّهٖ وَلَا تَحۡنَثۡ‌ؕ اِنَّا وَجَدۡنٰهُ صَابِرًا‌ ؕ نِعۡمَ الۡعَبۡدُ‌ ؕ اِنَّـهٗۤ اَوَّابٌ ﴿٤٤﴾

44. (అల్లాహ్ అతనితో అన్నాడు): "ఒక పుల్లల కట్టను నీ చేతిలోకి తీసికొని దానితో (నీ భార్యను) కొట్టు మరియు నీ ఒట్టును భంగపరచుకోకు."[17] వాస్తవానికి, మేము అతనిని ఎంతో సహనశీలునిగా పొందాము. అతను ఉత్తమ దాసుడు! నిశ్చయంగా, ఎల్లపుడు మా వైపునకు పశ్చాత్తాపంతో మరలుతూ ఉండేవాడు.

وَاذۡكُرۡ عِبٰدَنَاۤ اِبۡرٰهِيۡمَ وَاِسۡحٰقَ وَيَعۡقُوۡبَ اُولِى الۡاَيۡدِىۡ وَالۡاَبۡصَارِ ﴿٤٥﴾

45. మరియు మా దాసులైన ఇబ్రాహీమ్, ఇస్'హాఖ్ మరియు య'అఖూబ్‌లను జ్ఞాపకం చేసుకో! వారు గొప్ప కార్యశీలురు మరియు దూరదృష్టి గలవారు.

---

16. అల్లాహ్ (సు.తా.) చివరకు అయ్యూబ్ ('అ.స.) ప్రార్థనను అంగీకరించి అతని రోగాన్ని దూరంచేశాడు. మరియు అతను కోల్పోయిన ధనాన్ని, సంతానాన్ని తిరిగి ఇచ్చాడు. అంతేగాక అతనికి రెండింతలు అధికంగా ప్రసాదించాడు.

17. రోగపీడుతుడుగా ఉన్న కాలంలో అయ్యూబ్ ('అ.స.) కోపంతో తన భార్యను ఆమె తెలియకుండా చేసిన ఒక అపరాధానికి క్రోధితుడై నూరు కొరడా దెబ్బలు కొడతానని ప్రమాణం చేస్తారు. ఆ ప్రమాణం పూర్తి చేయటానికి అల్లాహ్ (సు.తా.) అతనితో నూరు పుల్లల కట్టతో ఒకసారి నీ భార్యను కొట్టి నీ ప్రమాణం పూర్తిచేసుకో అని ఆదేశిస్తాడు. చూడండి, 5:89. ఈ ఆజ్ఞ కేవలం అయ్యూబ్ ('అ.స.) కొరకేనా, లేక అందరి కొరకా అనే విషయంలో వ్యాఖ్యాతల మధ్య భేదాభిప్రాయాలున్నాయి. కొందరు అంటారు: ఒకవేళ మొదట ప్రమాణం చేసినప్పుడు కఠినంగా శిక్షించదలిచే అభిప్రాయం లేకుంటే ఇలా చేయవచ్చు, (ఫ'త్'హ్ అల్-ఖదీర్). ఒక 'హదీస్' ద్వారా తెలుస్తోంది: ఒకసారి దైవప్రవక్త ('స'అస) ఒక బలహీనుడైన వ్యభిచారికి, నూరు కొరడా దెబ్బలకు బదులుగా నూరు పుల్లలున్న చీపురు కట్టతో ఒకేసారి కొట్టి వదిలారు (ముస్నద్ అ'హ్మద్, 5/222, ఇబ్నె-మాజా).

46. నిశ్చయంగా, మేము వారిని ఒక విశిష్టగుణం కారణంగా ఎన్నుకున్నాము, అది వారి పరలోకచింతన.

إِنَّآ أَخۡلَصۡنَٰهُم بِخَالِصَةٖ ذِكۡرَى ٱلدَّارِ ٤٦

47. మరియు నిశ్చయంగా, మా దృష్టిలో వారు ఎన్నుకొనబడిన ఉత్తమ (పుణ్య) పురుషులలోని వారు!

وَإِنَّهُمۡ عِندَنَا لَمِنَ ٱلۡمُصۡطَفَيۡنَ ٱلۡأَخۡيَارِ ٤٧

48. మరియు ఇస్మా'యీల్, అల్-యస'అ మరియు జుల్- కిఫ్లలను[18] కూడా జ్ఞాపకం చేసుకో. మరియు వారందరూ ఎన్నుకొనబడిన ఉత్తమ పురుషులలోని వారు.

وَٱذۡكُرۡ إِسۡمَٰعِيلَ وَٱلۡيَسَعَ وَذَا ٱلۡكِفۡلِۖ وَكُلّٞ مِّنَ
ٱلۡأَخۡيَارِ ٤٨

49. ఇది ఒక ప్రస్తావన. మరియు నిశ్చయంగా! దైవభీతి గలవారికి ఉత్తమ గమ్యస్థానం ఉంది.

هَٰذَا ذِكۡرٞۚ وَإِنَّ لِلۡمُتَّقِينَ لَحُسۡنَ مَـَٔابٖ ٤٩

50. శాశ్వతమైన స్వర్గవనాలు, వాటి ద్వారాలు వారి కొరకు తెరువబడిఉంటాయి.

جَنَّٰتِ عَدۡنٖ مُّفَتَّحَةٗ لَّهُمُ ٱلۡأَبۡوَٰبُ ٥٠

51. అందులో వారు దిండ్లను ఆనుకొని కూర్చొని, అందులో వారు అనేక ఫలాలను మరియు పానీయాలను అడుగుతూ ఉంటారు. **(3/4)**

مُتَّكِـِٔينَ فِيهَا يَدۡعُونَ فِيهَا بِفَٰكِهَةٖ كَثِيرَةٖ
وَشَرَابٖ ٥١

52. * మరియు వారి దగ్గర సమ వయస్కులు మరియు తమ చూపులను వారి కొరకే ప్రత్యేకించుకొనే శీలవతులైన స్త్రీలు ఉంటారు.[19]

۞ وَعِندَهُمۡ قَٰصِرَٰتُ ٱلطَّرۡفِ أَتۡرَابٌ ٥٢

53. లెక్కదినం కొరకు మీతో (దైవభీతి గలవారితో) చేయబడిన వాగ్దానం ఇదే!

هَٰذَا مَا تُوعَدُونَ لِيَوۡمِ ٱلۡحِسَابِ ٥٣

---

18. అల్-యస'అ (Elisha 'అ.స.), ఇల్యాస్ (Elijah, 'అ.స.), తరువాత వచ్చిన ప్రవక్త. యస'అ, 'అరబ్బీ పదం కాదు. జు'ల్-కిఫ్ల్ కొరకు చూడండి, **21:85**.

19. ఇలాంటి వివరణ ఖుర్ఆన్‌లో మూడుసార్లు వచ్చింది. ఇక్కడ, **37:48** మరియు **55:56**లలో. ఇంకా చూడండి, **4:124,16:97** మరియు **40:40, 9:72** విశ్వసించి సత్కార్యాలుచేసేవారంతా (పురుషులు, స్త్రీలు) స్వర్గవాసులవుతారు. కావున ప్రతిపురుషునికి శీలవతి, విశ్వాసురాలైన తన భార్య స్వర్గంలో సహవాసి ('జౌజ)గా ఉంటుంది. ఇంకా చూడండి, **36:56:**'వారు మరియు వారి సహవాసులు (అ'జ్వాజ్), చల్లనినీడలలో, ఆసనాలమీద ఆనుకొని హాయిగా కూర్చొనిఉంటారు.'

إِنَّ هَٰذَا لَرِزْقُنَا مَا لَهُۥ مِن نَّفَادٍ ٥٤

54. నిశ్చయంగా, ఇదే మేమిచ్చే జీవనోపాధి. దానికి తరుగులేదు;

هَٰذَا ۚ وَإِنَّ لِلطَّٰغِينَ لَشَرَّ مَـَٔابٍ ٥٥

55. ఇదే (విశ్వాసులకు లభించేది). మరియు నిశ్చయంగా, తలబిరుసుతనంగల దుష్టులకు అతిచెడ్డ గమ్యస్థానం ఉంటుంది

جَهَنَّمَ يَصْلَوْنَهَا فَبِئْسَ ٱلْمِهَادُ ٥٦

56. నరకం! వారందులో కాలుతారు. ఎంత బాధాకరమైన విరామ(నివాస)స్థలము.

هَٰذَا فَلْيَذُوقُوهُ حَمِيمٌ وَغَسَّاقٌ ٥٧

57. ఇదే (దుష్టులకు లభించేది), కావున వారు దాని రుచిచూస్తారు; సలసలకాగే నీరు మరియు చీము.

وَءَاخَرُ مِن شَكْلِهِۦٓ أَزْوَٰجٌ ٥٨

58. ఇంకా ఇలాంటివే అనేకం ఉంటాయి!

هَٰذَا فَوْجٌ مُّقْتَحِمٌ مَّعَكُمْ ۖ لَا مَرْحَبًۢا بِهِمْ ۚ إِنَّهُمْ صَالُوا۟ ٱلنَّارِ ٥٩

59. "ఇదొక దళం, మీ వైపునకు త్రోయబడుతూ వస్తున్నది. వారికి ఎలాంటి స్వాగతం లేదు! నిశ్చయంగా, వారు నరకాగ్నిలో కాలుతారు."

قَالُوا۟ بَلْ أَنتُمْ لَا مَرْحَبًۢا بِكُمْ ۖ أَنتُمْ قَدَّمْتُمُوهُ لَنَا ۖ فَبِئْسَ ٱلْقَرَارُ ٦٠

60. (సత్యతిరస్కారులు తమను మార్గం తప్పించిన వారితో) అంటారు: "అయితే మీకు కూడా స్వాగతం లేదు కదా! ఈ పర్యవసానాన్ని మా ముందుకు తెచ్చిన వారు మీరే కదా! ఎంత చెడ్డ నివాసస్థలము."

قَالُوا۟ رَبَّنَا مَن قَدَّمَ لَنَا هَٰذَا فَزِدْهُ عَذَابًا ضِعْفًا فِى ٱلنَّارِ ٦١

61. వారు ఇంకా ఇలా అంటారు: "ఓ మా ప్రభూ! మా యెదుట దీనిని (నరకాన్ని) తెచ్చిన వానికి రెట్టింపు నరకాగ్ని శిక్షను విధించు!"[20]

وَقَالُوا۟ مَا لَنَا لَا نَرَىٰ رِجَالًا كُنَّا نَعُدُّهُم مِّنَ ٱلْأَشْرَارِ ٦٢

62. ఇంకా వారు ఇలా అంటారు: "మాకేమయింది? మనం చెడ్డవారిగా ఎంచిన వారు ఇక్కడ మనకు కనబడటంలేదేమిటి?

أَتَّخَذْنَٰهُمْ سِخْرِيًّا أَمْ زَاغَتْ عَنْهُمُ ٱلْأَبْصَٰرُ ٦٣

63. "మనం ఊరికే వారిని ఎగతాళి చేశామా? లేదా వారు మనకు కనుమరుగయ్యారా?"

---

20. చూడండి, **7:38** మరియు **33:67-68**. అక్కడ కూడా ఇలాగే అంటారు.

64. నిశ్చయంగా, ఇదే నిజం! నరకవాసులు ఇలాగే వాదులాడుకుంటారు.

إِنَّ ذَٰلِكَ لَحَقٌّ تَخَاصُمُ أَهْلِ النَّارِ ۝٦٤

65. (ఓ ము'హమ్మద్!) వారితో ఇలా అను: "వాస్తవానికి నేను హెచ్చరించేవాడను మాత్రమే! అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్యుడు లేడు! ఆయన అద్వితీయుడు తన సృష్టిమీద సంపూర్ణ అధికారం గలవాడు.[21]

قُلْ إِنَّمَا أَنَا مُنذِرٌ ۖ وَمَا مِنْ إِلَٰهٍ إِلَّا اللَّهُ الْوَاحِدُ الْقَهَّارُ ۝٦٥

66. "ఆకాశాలు, భూమి మరియు వాటి మధ్య ఉన్న సమస్తానికి ప్రభువు, సర్వశక్తి మంతుడు, క్షమాశీలుడు."

رَبُّ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَمَا بَيْنَهُمَا الْعَزِيزُ الْغَفَّارُ ۝٦٦

67. వారితో అను: "ఇది (ఈ ఖుర్ఆన్) ఒక గొప్ప సందేశం.

قُلْ هُوَ نَبَأٌ عَظِيمٌ ۝٦٧

68. "దాని నుండి మీరు విముఖులవు తున్నారు!"

أَنتُمْ عَنْهُ مُعْرِضُونَ ۝٦٨

69. (ఓ ము'హమ్మద్! ఇలా అను): "ఉన్నత స్థానాలలో ఉన్న ముఖ్యుల (దేవదూతల) మధ్య (ఆదమ్ సృష్టిని గురించి) ఒకప్పుడు జరిగిన వివాదం గురించి నాకు తెలియదు.[22]

مَا كَانَ لِيَ مِنْ عِلْمٍ بِالْمَلَإِ الْأَعْلَىٰ إِذْ يَخْتَصِمُونَ ۝٦٩

70. "కాని అదినాకు దివ్యజ్ఞానం (వ'హీ) ద్వారానే తెలుపబడింది. వాస్తవానికి, నేను స్పష్టంగా హెచ్చరికచేసేవాణ్ణి మాత్రమే!"

إِن يُوحَىٰ إِلَيَّ إِلَّا أَنَّمَا أَنَا نَذِيرٌ مُّبِينٌ ۝٧٠

71. నీ ప్రభువు దేవదూతలతో ఇలా అన్న మాటను (జ్ఞాపకంచేసుకో): "నేను మట్టితో ఒక మనిషిని సృష్టించబోతున్నాను.[23]

إِذْ قَالَ رَبُّكَ لِلْمَلَائِكَةِ إِنِّي خَالِقٌ بَشَرًا مِّن طِينٍ ۝٧١

---

21. అల్-వాహిద్ అల్-ఖహ్హార్: అద్వితీయుడు ప్రబలుడు, చూడండి, 6:18 వ్యాఖ్యానం 12.
22. ఈ వివాదం గురించి చూడండి, 2:30-34. ఆదమ్('అ.స.)ను గురించి చూడండి, 7:11-18, 15:26-44, 17:61-65, 18:50, 38:69-85. ఈ ఆయత్ వీటన్నింటి కంటే మొదట అవతరింప జేయబడింది.
23. బషరున్: అంటే ప్రదర్శన, ఇతరులకు కనిపించగలది.
జిన్నున్: అంటే కనబడనిది, ఇవి రెండు వ్యతిరేక భౌతికస్థితిగల జీవాలు.

72. "ఇక ఎప్పుడైతే, నేను అతని సృష్టిని పూర్తిచేసి అతనిలో నా (తరఫునుండి) ఆత్మను (జీవాన్ని) ఊదుతానో అప్పుడు,[24] మీరు అతని ముందు సాష్టాంగం(సజ్దా)లో పడిపోండి."[25]

فَإِذَا سَوَّيْتُهُۥ وَنَفَخْتُ فِيهِ مِن رُّوحِى فَقَعُوا۟ لَهُۥ سَٰجِدِينَ ﴿٧٢﴾

73. అప్పుడు దేవదూతలందరూ కలసి అతనికి సజ్దా చేశారు[26]

فَسَجَدَ ٱلْمَلَٰٓئِكَةُ كُلُّهُمْ أَجْمَعُونَ ﴿٧٣﴾

74. ఒక్క ఇబ్లీస్[27] తప్ప! అతడు గర్వితుడయ్యాడు మరియు సత్య తిరస్కారులలో కలిసిపోయాడు.

إِلَّآ إِبْلِيسَ ٱسْتَكْبَرَ وَكَانَ مِنَ ٱلْكَٰفِرِينَ ﴿٧٤﴾

75. (అల్లాహ్) ఇలా అన్నాడు: "ఓ ఇబ్లీస్! నేను నా రెండు చేతులతో సృష్టించిన వానికి సాష్టాంగం (సజ్దా) చేయకుండా నిన్ను ఆపింది ఏమిటీ? నీవుగర్వితుడవైపోయావా! లేదా నిన్ను, నీవు ఉన్నతశ్రేణికిచెందిన వాడవనుకున్నావా?"

قَالَ يَٰٓإِبْلِيسُ مَا مَنَعَكَ أَن تَسْجُدَ لِمَا خَلَقْتُ بِيَدَىَّ ۖ أَسْتَكْبَرْتَ أَمْ كُنتَ مِنَ ٱلْعَالِينَ ﴿٧٥﴾

76. (ఇబ్లీస్) అన్నాడు: "నేను అతనికంటే శ్రేష్ఠుడను. నీవు నన్ను అగ్నితో సృష్టించావు మరియు అతనిని మట్టితో సృష్టించావు."

قَالَ أَنَا۠ خَيْرٌ مِّنْهُ ۖ خَلَقْتَنِى مِن نَّارٍ وَخَلَقْتَهُۥ مِن طِينٍ ﴿٧٦﴾

---

24. రూహున్: ఆత్మ (ప్రాణం), దీని యజమాని కేవలం అల్లాహ్ (సు.తా.) మాత్రమే. ఆత్మ అనేది అల్లాహ్ (సు.తా.) తప్ప ఇతరుల ఆధీనంలో లేదు. అది (ఆత్మ) ఊదగానే మానవుడు చలనంలోకి వస్తాడు. మానవునిలో అల్లాహ్ (సు.తా.) ఆత్మను ఊదాడు. ఇది ఎంత గౌరవప్రదమైన విషయం.

25. ఈ సజ్దా గౌరవార్థం చేసిందే. అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞను శిరసావహించటానికి. ఇది ఆరాధనగా చేసిన సజ్దా కాదు. దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస) సున్నత్‌లో గౌరవార్థం చేసే సజ్దా కూడా హరాం చేయబడింది. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'ఒకవేళ ఇది అనుమతించబడి ఉంటే నేను స్త్రీకి తన భర్తకు సజ్దా చేసే అనుమతి ఇచ్చేవాడిని.' (తిర్మిజీ', అల్బానీ ప్రమాణీకం).

26. దైవదూతలందరూ కలసి ఒకే సారి సజ్దా చేశారు.

27. ఇబ్లీస్ దైవదూత కాడు, అతడు జిన్, అగ్నితో సృష్టించబడ్డాడు. దైవదూత ('అలైహిమ్ స.)లు జ్యోతి(నూర్)తో సృష్టించబడ్డారు. ఆదమ్‌కు దైవదూతలు సజ్దా చేసినప్పుడు అతడు అక్కడ ఉండి కూడా అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞను శిరసావహించలేదు, కాబట్టి అల్లాహ్ (సు.తా.) అతడ్ని శపించాడు (బహిష్కరించాడు).

***

77. (అల్లాహ్) అన్నాడు: "ఇక ఇక్కడి నుండి వెళ్ళిపో! నిశ్చయంగా నీవు భ్రష్టుడవు.

قَالَ فَاخْرُجْ مِنْهَا فَإِنَّكَ رَجِيمٌ ﴿٧٧﴾

78. "మరియు నిశ్చయంగా, తీర్పుదినం వరకు నీపై నా శాపం (బహిష్కారం) ఉంటుంది."

وَإِنَّ عَلَيْكَ لَعْنَتِي إِلَىٰ يَوْمِ الدِّينِ ﴿٧٨﴾

79. (అప్పుడు ఇబ్లీస్) ఇలా మనవి చేసుకున్నాడు: "ఓ నా ప్రభూ! మృతులు తిరిగి లేపబడే దినంవరకు నాకు వ్యవధినివ్వు!"

قَالَ رَبِّ فَأَنظِرْنِي إِلَىٰ يَوْمِ يُبْعَثُونَ ﴿٧٩﴾

80. (అల్లాహ్) సెలవిచ్చాడు: "సరే! నీకు వ్యవధి ఇవ్వబడుతోంది!

قَالَ فَإِنَّكَ مِنَ الْمُنظَرِينَ ﴿٨٠﴾

81. "ఆ నియమితదినపు ఆ గడువు వచ్చే వరకు."

إِلَىٰ يَوْمِ الْوَقْتِ الْمَعْلُومِ ﴿٨١﴾

82. (ఇబ్లీస్) అన్నాడు: "నీ శక్తి సాక్షిగా నేను వారందరినీ తప్పుదారి పట్టిస్తాను;

قَالَ فَبِعِزَّتِكَ لَأُغْوِيَنَّهُمْ أَجْمَعِينَ ﴿٨٢﴾

83. "వారిలోనుండి నీవు ఎన్నుకున్న నీ దాసుల్ని తప్ప!"

إِلَّا عِبَادَكَ مِنْهُمُ الْمُخْلَصِينَ ﴿٨٣﴾

84. (అల్లాహ్) అన్నాడు: "అయితే సత్యం ఇదే! మరియు నేను సత్యం పలుకుతున్నాను;

قَالَ فَالْحَقُّ وَالْحَقَّ أَقُولُ ﴿٨٤﴾

85. "నీవు మరియు వారిలోనుండి నిన్ను అనుసరించే వారందరితో నేను నరకాన్ని నింపుతాను!"

لَأَمْلَأَنَّ جَهَنَّمَ مِنكَ وَمِمَّن تَبِعَكَ مِنْهُمْ أَجْمَعِينَ ﴿٨٥﴾

86. (ఓ ప్రవక్తా!) వారితో అను: "నేను దీని (ఈ సందేశం) కొరకు మీనుండి, ఎలాంటి ప్రతిఫలాన్ని అడగటంలేదు మరియు నేను వంచకులలోనివాడను కాను.

قُلْ مَا أَسْأَلُكُمْ عَلَيْهِ مِنْ أَجْرٍ وَمَا أَنَا مِنَ الْمُتَكَلِّفِينَ ﴿٨٦﴾

87. "ఇది (ఈ ఖుర్ఆన్) సమస్తలోకాల వారందరికీ కేవలం ఒక జ్ఞాపిక (హితబోధ)!

إِنْ هُوَ إِلَّا ذِكْرٌ لِّلْعَالَمِينَ ﴿٨٧﴾

88. "మరియు అచిరకాలంలోనే దీని ఉద్దేశాన్ని (వార్తను) మీరు తప్పక తెలుసుకుంటారు."

وَلَتَعْلَمُنَّ نَبَأَهُ بَعْدَ حِينٍ ﴿٨٨﴾

*****

39. సూరహ్ అ'జ్-'జుమర్

سُورَةُ الزُّمَرِ

'జుమరున్: అంటే గుంపులు, సముదాయం, సమూహం లేక సైనికులు అని అర్థం. ఈ సూరహ్ మధ్య మక్కా కాలంలో అవతరింపజేయబడింది. ఇందులో 75 ఆయతులు ఉన్నాయి. ఈ పదం 71-73 ఆయత్‌లలో వచ్చింది. అల్లాహ్ (సు.తా.) ఉనికి మరియు ఆయన ఏకత్వం, సృష్టియొక్క ప్రతి దానిలో విశదమౌతోంది. ఎన్నో ఆయతులు అంతిమ ఘడియను గురించి కూడా వివరిస్తున్నాయి. దైవప్రవక్త ('స'అస) ప్రతి రాత్రి నమా'జ్‌లో సూరహ్ అల్ ఇస్రా (17) మరియు ఈ సూరహ్ చదివేవారు. (తిర్మిజీ', అల్బానీ ప్రమాణీకం). ఈ అనుక్రమంలో ఇది చివరి (ఆరవ) సూరహ్.

బِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

تَنزِيلُ الْكِتَابِ مِنَ اللَّهِ الْعَزِيزِ الْحَكِيمِ ①

1. ఈ గ్రంథ (ఖుర్ఆన్) అవతరణ సర్వ శక్తిమంతుడు, మహా వివేకవంతుడైన అల్లాహ్ తరఫునుండి జరిగింది.

إِنَّا أَنزَلْنَا إِلَيْكَ الْكِتَابَ بِالْحَقِّ فَاعْبُدِ اللَّهَ مُخْلِصًا لَّهُ الدِّينَ ②

2. (ఓ ము'హమ్మద్!) నిశ్చయంగా మేము ఈ గ్రంథాన్ని, సత్యంతో నీపై అవతరింపజేశాము. కావున నీవు అల్లాహ్‌నే ఆరాధిస్తూ నీభక్తిని కేవలం ఆయన కొరకే ప్రత్యేకించుకో!

أَلَا لِلَّهِ الدِّينُ الْخَالِصُ ۚ وَالَّذِينَ اتَّخَذُوا مِن دُونِهِ أَوْلِيَاءَ مَا نَعْبُدُهُمْ إِلَّا لِيُقَرِّبُونَا إِلَى اللَّهِ زُلْفَىٰ إِنَّ اللَّهَ يَحْكُمُ بَيْنَهُمْ فِي مَا هُمْ فِيهِ يَخْتَلِفُونَ ۗ إِنَّ اللَّهَ لَا يَهْدِي مَنْ هُوَ كَاذِبٌ كَفَّارٌ ③

3. వినండి! భక్తి కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే ప్రత్యేకించబడింది! ఇక ఆయనను వదలి ఇతరులను సంరక్షకులుగా చేసుకునే వారు (ఇలా అంటారు): "వారు మమ్మల్ని అల్లాహ్ సాన్నిధ్యానికి చేర్చుతారని మాత్రమే మేము వారిని ఆరాధిస్తున్నాము!"[1] నిశ్చయంగా

---

1. సిఫారస్: అల్లాహ్ (సు.తా.) దగ్గర ఎవరి సిఫారసూ చెల్లదు. ఆయన అనుమతించిన వారి సిఫారస్ తప్ప! వారు దైవదూతలు గానీ ప్రవక్తలు గానీ లేక సత్పురుషులు కావచ్చు. కాని ముఖ్య విషయ మేమిటంటే, అల్లాహ్ (సు.తా.), తనకు తప్ప ఇతరులకు ఆరాధన / దాస్యం, చేయటాన్ని ఎన్నటికీ క్షమించడు. దైవత్వంలో ఆయనకు భాగస్వాములను కల్పిస్తే, ఆయన (సు.తా.) దానిని ఎన్నటికీ క్షమించడు. అది తప్ప ఇతర ఏ పాపాన్నైనా, తానుకోరిన వారిని క్షమించవచ్చు!

అల్లాహ్ వారిలో ఉన్న భేదాభిప్రాయాలకు తగినట్లుగా వారి మధ్య తీర్పుచేస్తాడు.[2] నిశ్చయంగా, అల్లాహ్ అసత్యవాదికి, కృతఘ్నునికి మార్గదర్శకత్వం చేయడు.[3]

لَوْ أَرَادَ اللَّهُ أَن يَتَّخِذَ وَلَدًا لَّاصْطَفَىٰ مِمَّا يَخْلُقُ مَا يَشَاءُ ۚ سُبْحَانَهُ ۖ هُوَ اللَّهُ الْوَاحِدُ الْقَهَّارُ ④

4. ఒకవేళ అల్లాహ్ ఎవరినైనా కుమారునిగా చేసుకోదలిస్తే,[4] తన సృష్టిలో తాను కోరిన వానిని ఎన్నుకొని ఉండేవాడు. ఆయన సర్వలోపాలకు అతీతుడు. ఆయన, అల్లాహ్! అద్వితీయుడు, తనసృష్టి మీద సంపూర్ణ అధికారం (ప్రాబల్యం) గలవాడు.[5]

خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ بِالْحَقِّ ۖ يُكَوِّرُ اللَّيْلَ عَلَى النَّهَارِ وَيُكَوِّرُ النَّهَارَ عَلَى اللَّيْلِ ۖ وَسَخَّرَ الشَّمْسَ وَالْقَمَرَ ۖ كُلٌّ يَجْرِي لِأَجَلٍ مُّسَمًّى ۗ أَلَا هُوَ الْعَزِيزُ الْغَفَّارُ ⑤

5. ఆయన ఆకాశాలను మరియు భూమిని సత్యంతో సృష్టించాడు.[6] ఆయన రాత్రిని పగటిమీద చుట్టుతున్నాడు. మరియు పగటిని రాత్రిమీద చుట్టుతున్నాడు.[7] సూర్యుణ్ణి మరియు చంద్రుణ్ణి నియమబద్ధులుగా చేసిఉంచాడు. వాటిలో ప్రతిఒక్కటీ ఒక నిర్ణీతకాలంలో (నిర్ణీతపరిధిలో) పయనిస్తున్నాయి. వినండి! ఆయన, సర్వశక్తిమంతుడు, క్షమించేవాడు.

خَلَقَكُم مِّن نَّفْسٍ وَاحِدَةٍ ثُمَّ جَعَلَ مِنْهَا زَوْجَهَا وَأَنزَلَ لَكُم مِّنَ الْأَنْعَامِ ثَمَانِيَةَ أَزْوَاجٍ ۚ يَخْلُقُكُمْ فِي بُطُونِ أُمَّهَاتِكُمْ خَلْقًا مِّن بَعْدِ خَلْقٍ فِي ظُلُمَاتٍ ثَلَاثٍ ۚ ذَٰلِكُمُ اللَّهُ رَبُّكُمْ لَهُ الْمُلْكُ ۖ لَا إِلَٰهَ إِلَّا هُوَ ۖ فَأَنَّىٰ تُصْرَفُونَ ⑥

6. ఆయన మిమ్మల్ని ఒకే ప్రాణి (ఆదమ్) నుండి సృష్టించాడు. తరువాత అతని నుండి అతనిజంట('జౌజ)ను పుట్టించాడు.[8] మరియు మీ కొరకు ఎనిమిది జతల (ఆడ మగ) పశువులను పుట్టించాడు.[9] ఆయన మిమ్మల్ని మీ తల్లుల గర్భాలలో మూడు చీకటి తెరలలో ఒక

---

2. అంటే ఆరాధించిన వారి మరియు ఆరాధించబడే వారి మధ్య, తీర్పు చేస్తాడు. ఇంకా చూడండి, 34:31-33.
3. చూడండి, 6:22-24.
4. చూడండి, 6:100 అల్లాహ్ (సు.తా.) సంతానపు లోభానికి అతీతుడు. నిరపేక్షాపరుడు.
5. చూడండి, 6:18 వ్యాఖ్యానం 12.
6. చూడండి, 10:5.
7. చూడండి, 7:54.
8. చూడండి, 4:1. 'జౌజ: అంటే, జంట, జత, సహచరి, సహవాసి అనే అర్థాలున్నాయి.
9. అంటే గొర్రె, మేక, ఆవు మరియు ఒంటె. ఇవి ఆడ మగ కలిసి ఎనిమిది అవుతాయి, వివరాలు 6:143-144లలో వచ్చాయి.

రూపం తరువాత మరొక రూపాన్ని ఇచ్చాడు.[10] ఆయనే అల్లాహ్! మీ ప్రభువు విశ్వాధిపత్యం ఆయనదే, ఆయన తప్ప మరొక ఆరాధ్యదేవుడు లేడు. అలాంటప్పుడు మీరు ఎలా (సత్యంనుండి) తప్పించ బడుతున్నారు?

إِن تَكْفُرُوا فَإِنَّ اللَّهَ غَنِيٌّ عَنكُمْ ۖ وَلَا يَرْضَىٰ لِعِبَادِهِ الْكُفْرَ ۖ وَإِن تَشْكُرُوا يَرْضَهُ لَكُمْ ۗ وَلَا تَزِرُ وَازِرَةٌ وِزْرَ أُخْرَىٰ ۗ ثُمَّ إِلَىٰ رَبِّكُم مَّرْجِعُكُمْ فَيُنَبِّئُكُم بِمَا كُنتُمْ تَعْمَلُونَ ۚ إِنَّهُ عَلِيمٌ بِذَاتِ الصُّدُورِ ⑦

7. ఒకవేళ మీరు సత్యాన్ని తిరస్కరిస్తే, నిశ్చయంగా, అల్లాహ్ మీ అక్కర లేని వాడు.[11] మరియు ఆయన తన దాసులు సత్యతిరస్కార వైఖరిని అవలంబించడాన్ని ఇష్టపడడు. మరియు మీరు కృతజ్ఞులైనట్లయితే ఆయన మీ పట్ల ఎంతో సంతోషపడతాడు. మరియు బరువు మోసేవాడు ఎవ్వడూ ఇతరుల బరువును మోయడు.[12] చివరకు మీరందరికీ, మీ ప్రభువు వైపునకే మరల వలసి ఉంది! అప్పుడు ఆయన, మీరు ఏమేమి చేస్తూ ఉండేవారో మీకు తెలియజేస్తాడు. నిశ్చయంగా, ఆయనకు హృదయాలలో ఉన్న విషయాలన్నీ బాగా తెలుసు. **(7/8)**

وَإِذَا مَسَّ الْإِنسَانَ ضُرٌّ دَعَا رَبَّهُ مُنِيبًا إِلَيْهِ ثُمَّ إِذَا خَوَّلَهُ نِعْمَةً مِّنْهُ نَسِيَ مَا كَانَ يَدْعُو إِلَيْهِ مِن قَبْلُ وَجَعَلَ لِلَّهِ أَندَادًا لِّيُضِلَّ عَن سَبِيلِهِ ۚ قُلْ تَمَتَّعْ بِكُفْرِكَ قَلِيلًا ۖ إِنَّكَ مِنْ أَصْحَابِ النَّارِ ⑧

8. * మానవునికి ఏదైనా కష్టం కలిగినప్పుడు అతడు పశ్చాత్తాపంతో తన ప్రభువు వైపునకు మరలి ఆయనను వేడుకుంటాడు. తరువాత ఆయన (అల్లాహ్) అతనికి తన అనుగ్రహాన్ని ప్రసాదించినప్పుడు, అతడు పూర్వం దేనిని గురించి వేడుకుంటూ ఉండేవాడో దానిని మరచిపోతాడు మరియు అల్లాహ్‌కు సాటి కల్పించి, (ఇతరులను) ఆయన మార్గంనుండి తప్పిస్తాడు.[13] (అలాంటి వానితో) ఇలా అను:

---

10. ఈ తెరలు: **(1)** తల్లి కడుపు (Abdominal Wall), **(2)** గర్భాశయం (Uterine Wall), **(3)** మావిపొర (Amniotic Membrane). ఇంకా చూడండి, **22:5**, **23:12-14**.

11. చూడండి, **14:8**.

12. ఈ వాక్యం ఖుర్ఆన్‌లో ఐదుసార్లు వచ్చింది. ఇక్కడ మరియు **6:164**, **17:15**, **35:18**, మరియు **53:38**. ఇది: 'ఏసు క్రీస్తు, క్రైస్తవులందరి పాపభారాన్ని భరిస్తారు.' అని క్రైస్తవులు అనే సిద్ధాంతాన్ని ఖండిస్తోంది.

13. చూడండి, **2:22**.

“నీవు, నీ సత్యతిరస్కార వైఖరితో కొంతకాలం సంతోషపడు. నిశ్చయంగా, నీవు నరకవాసుల్లోని వాడవవుతావు!”

9. ఏమీ? ఎవడైతే శ్రద్ధతో రాత్రి ఘడియలలో సాష్టాంగం (సజ్దా) చేస్తూ మరియు నిలిచి (నమా'జ్) చేస్తూ, పరలోక (జీవిత)మును గురించి భయపడుతూ, తన ప్రభువు కారుణ్యాన్ని ఆశిస్తూఉంటాడో! (అలాంటివాడు, అలాచేయనివాడితోసమానుడా)?వారిని అడుగు: “ఏమీ? విజ్ఞానులు మరియు అజ్ఞానులు సరి సమానులు కాగలరా? వాస్తవానికి బుద్ధి మంతులే హితబోధ స్వీకరిస్తారు.

أَمَّنْ هُوَ قَانِتٌ آنَاءَ اللَّيْلِ سَاجِدًا وَقَائِمًا يَحْذَرُ الْآخِرَةَ وَيَرْجُو رَحْمَةَ رَبِّهِ ۗ قُلْ هَلْ يَسْتَوِي الَّذِينَ يَعْلَمُونَ وَالَّذِينَ لَا يَعْلَمُونَ ۗ إِنَّمَا يَتَذَكَّرُ أُولُو الْأَلْبَابِ ﴿٩﴾

10. (ఓ ము'హమ్మద్! అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడని) అను: “ఓ విశ్వసించిన నా దాసులారా! మీ ప్రభువునందు భయభక్తులు కలిగిఉండండి. ఎవరైతే ఈలోకంలో సత్పురుషులై ఉంటారో (వారికి పరలోకంలో) మేలు జరుగుతుంది. మరియు అల్లాహ్ భూమి చాలా విశాలమైనది.[14] నిశ్చయంగా, సహనంవహించిన వారికి లెక్కలేనంత ప్రతిఫలం ఇవ్వబడుతుంది.”

قُلْ يَا عِبَادِ الَّذِينَ آمَنُوا اتَّقُوا رَبَّكُمْ ۚ لِلَّذِينَ أَحْسَنُوا فِي هَٰذِهِ الدُّنْيَا حَسَنَةٌ ۗ وَأَرْضُ اللَّهِ وَاسِعَةٌ ۗ إِنَّمَا يُوَفَّى الصَّابِرُونَ أَجْرَهُمْ بِغَيْرِ حِسَابٍ ﴿١٠﴾

11. (ఓ ము'హమ్మద్! ఇంకా) ఇలా అను: “నిశ్చయంగా, నేను అల్లాహ్‌ను మాత్రమే ఆరాధిస్తూ, నా భక్తిని కేవలం ఆయన కొరకే ప్రత్యేకించుకోవాలని ఆజ్ఞాపించబడ్డాను.

قُلْ إِنِّي أُمِرْتُ أَنْ أَعْبُدَ اللَّهَ مُخْلِصًا لَهُ الدِّينَ ﴿١١﴾

12. “మరియు నేను అందరికంటేముందు (అల్లాహ్‌కు) విధేయుడను (ముస్లింను) అయి ఉండాలి.” అని కూడా ఆజ్ఞాపించబడ్డాను.

وَأُمِرْتُ لِأَنْ أَكُونَ أَوَّلَ الْمُسْلِمِينَ ﴿١٢﴾

---

14. పాపం మరియు సత్యతిరస్కారం నుండి పుణ్యం, సత్యం మరియు అల్లాహ్ (సు.తా.) వైపునకు మరలే అవకాశం ఎల్లప్పుడూ ఉంది. ఇదే వాస్తవమైన 'హిజ్రత్' వలసపోవటం. ఇంకా చూడండి, **4:97**. ఒక వ్యక్తికి తన నివాసస్థలంలో ఉంటూ ఈమాన్‌పై ఉండటం దుర్భరమైతే! అతడు ఇతర చోట్లకు హిజ్రత్ చేసి తన ధర్మాన్ని కాపాడుకోవాలి.

13. (ఇంకా) ఇలా అను: "ఒకవేళ నేను నా ప్రభువుకు అవిధేయుడనైతే ఆమహాదినపు శిక్షకు గురిఅవుతానని భయపడుతున్నాను."

قُلْ إِنِّيٓ أَخَافُ إِنْ عَصَيْتُ رَبِّي عَذَابَ يَوْمٍ عَظِيمٍ ﴿١٣﴾

14. (ఇంకా) ఇలా అను: "నేను కేవలం అల్లాహ్‌నే ఆరాధిస్తూ నాభక్తిని (ఆరాధనను) కేవలం ఆయనకొరకే ప్రత్యేకించుకుంటాను;

قُلِ ٱللَّهَ أَعْبُدُ مُخْلِصًا لَّهُۥ دِينِي ﴿١٤﴾

15. "కావున మీరు ఆయనను వదలి మీకు ఇష్టమైన వారిని ఆరాధించండి!" ఇంకా ఇలాఅను: "పునరుత్థానదినమున తమకు తాము మరియు తమ కుటుంబంవారికి నష్టం కలిగించుకున్నవారే,నిశ్చయంగానష్టపడ్డవారు. వాస్తవానికి అదే స్పష్టమైన నష్టం!"

فَٱعْبُدُوا۟ مَا شِئْتُم مِّن دُونِهِۦ ۗ قُلْ إِنَّ ٱلْخَٰسِرِينَ
ٱلَّذِينَ خَسِرُوٓا۟ أَنفُسَهُمْ وَأَهْلِيهِمْ يَوْمَ ٱلْقِيَٰمَةِ ۗ
أَلَا ذَٰلِكَ هُوَ ٱلْخُسْرَانُ ٱلْمُبِينُ ﴿١٥﴾

16. వారిని, వారిపై నుండి అగ్ని జ్వాలలు క్రమ్ముకుంటాయి మరియు వారి క్రింది నుండి (అగ్నిజ్వాలలు) క్రమ్ము కుంటాయి. ఈ విధంగా, అల్లాహ్ తన దాసులను భయపెడుతున్నాడు:[15] "ఓ నా దాసులారా! నా పట్ల మాత్రమే భయభక్తులు కలిగి ఉండండి."

لَهُم مِّن فَوْقِهِمْ ظُلَلٌ مِّنَ ٱلنَّارِ وَمِن تَحْتِهِمْ ظُلَلٌ ۚ
ذَٰلِكَ يُخَوِّفُ ٱللَّهُ بِهِۦ عِبَادَهُۥ ۚ يَٰعِبَادِ فَٱتَّقُونِ ﴿١٦﴾

17. మరియు ఎవరైతే కల్పితదైవాలను ('తాగూత్‌లను) త్యజించి, వాటిని ఆరాధించకుండా, పశ్చాత్తాపంతో అల్లాహ్ వైపునకు మరలుతారో! వారికి శుభవార్త ఉంది.[16] కావున నా దాసులకు ఈ శుభవార్తను ఇవ్వు.

وَٱلَّذِينَ ٱجْتَنَبُوا۟ ٱلطَّٰغُوتَ أَن يَعْبُدُوهَا
وَأَنَابُوٓا۟ إِلَى ٱللَّهِ لَهُمُ ٱلْبُشْرَىٰ ۚ فَبَشِّرْ عِبَادِ ﴿١٧﴾

18. ఎవరైతే మాటను శ్రద్ధగావిని, అందులోని ఉత్తమమైన దానిని అనుసరిస్తారో! అలాంటి వారే, అల్లాహ్ మార్గదర్శకత్వం పొందిన వారు. మరియు అలాంటి వారే బుద్ధిమంతులు.

ٱلَّذِينَ يَسْتَمِعُونَ ٱلْقَوْلَ فَيَتَّبِعُونَ أَحْسَنَهُۥٓ ۚ أُو۟لَٰٓئِكَ
ٱلَّذِينَ هَدَىٰهُمُ ٱللَّهُ ۖ وَأُو۟لَٰٓئِكَ هُمْ أُو۟لُوا۟ ٱلْأَلْبَٰبِ ﴿١٨﴾

---

15. ఇక్కడ అల్లాహ్ (సు.తా.) తన దాసులను మరొకసారి: 'నరకాగ్ని నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోండి.' అని హెచ్చరిస్తున్నాడు. ఈ విధమైన హెచ్చరిక ఖుర్ఆన్‌లో ఎన్నోసార్లు వచ్చింది. చూడండి, **74:35-36**.

16. చూడండి, **10:62-64**.

19. ఏమీ? ఎవడిని గురించి అయితే ఆయన (అల్లాహ్ తరఫు నుండి) శిక్ష నిర్ణయించ బడిఉందో, వానిని నీవు నరకాగ్నిలో నుండి బయటికి తీయగలవా?

أَفَمَنْ حَقَّ عَلَيْهِ كَلِمَةُ الْعَذَابِ ۗ أَفَأَنتَ تُنقِذُ
مَن فِي النَّارِ ﴿١٩﴾

20. కాని ఎవరైతే తమ ప్రభువు యెడల భయభక్తులు కలిగిఉన్నారో! వారికొరకు అంతస్తుపై అంతస్తుగా, కట్టబడిన ఎత్తైన భవనాలు ఉంటాయి. వాటి క్రింద సెలయేళ్ళు ప్రవహిస్తూ ఉంటాయి. ఇది అల్లాహ్ వాగ్దానం. అల్లాహ్ తన వాగ్దానాన్ని ఎన్నడూ భంగపరచడు.

لَٰكِنِ الَّذِينَ اتَّقَوْا رَبَّهُمْ لَهُمْ غُرَفٌ مِّن فَوْقِهَا غُرَفٌ
مَّبْنِيَّةٌ تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ ۖ وَعْدَ اللَّهِ ۖ لَا يُخْلِفُ
اللَّهُ الْمِيعَادَ ﴿٢٠﴾

21. ఏమీ? నీకు తెలియదా? నిశ్చయంగా, అల్లాహ్ ఆకాశం నుండి నీటిని కురిపించి, తరువాత దానిని భూమిలో ఊటలుగా ప్రవహింపజేస్తున్నాడని? ఆ తరువాత దానివల్ల వివిధ రంగుల వృక్షకోటిని ఉత్పత్తిచేస్తాడు. ఆ తరువాత అది ఎండిపోయినపుడు, నీవు దానిని పసుపురంగుగా మారిపోవటాన్ని చూస్తావు. చివరకు ఆయన దానిని పొట్టుగా మార్చివేస్తాడు. నిశ్చయంగా, ఇందులో బుద్ధిమంతులకు హితబోధ ఉంది.

أَلَمْ تَرَ أَنَّ اللَّهَ أَنزَلَ مِنَ السَّمَاءِ مَاءً فَسَلَكَهُ يَنَابِيعَ
فِي الْأَرْضِ ثُمَّ يُخْرِجُ بِهِ زَرْعًا مُّخْتَلِفًا أَلْوَانُهُ ثُمَّ يَهِيجُ
فَتَرَاهُ مُصْفَرًّا ثُمَّ يَجْعَلُهُ حُطَامًا ۚ إِنَّ فِي ذَٰلِكَ
لَذِكْرَىٰ لِأُولِي الْأَلْبَابِ ﴿٢١﴾

22. ఏమీ? ఏ వ్యక్తి హృదయాన్నైతే అల్లాహ్ విధేయత (ఇస్లామ్) కొరకు తెరుస్తాడో, అతడు తన ప్రభువు చూపిన వెలుగులో నడుస్తూ ఉంటాడో (అలాంటివాడు సత్య తిరస్కారితో సమానుడు కాగలడా?) ఎవరి హృదయాలైతే అల్లాహ్ హితోపదేశం పట్ల కఠినమై పోయాయో, అలాంటి వారికి వినాశం ఉంది. అలాంటివారు స్పష్టమైన మార్గ భ్రష్టత్వంలో పడి ఉన్నారు!

أَفَمَن شَرَحَ اللَّهُ صَدْرَهُ لِلْإِسْلَامِ فَهُوَ عَلَىٰ نُورٍ مِّن
رَّبِّهِ ۚ فَوَيْلٌ لِّلْقَاسِيَةِ قُلُوبُهُم مِّن ذِكْرِ اللَّهِ ۚ
أُولَٰئِكَ فِي ضَلَالٍ مُّبِينٍ ﴿٢٢﴾

اَللّٰهُ نَزَّلَ اَحۡسَنَ الۡحَدِيۡثِ كِتٰبًا مُّتَشَابِهًا مَّثَانِىَ ۖ تَقۡشَعِرُّ مِنۡهُ جُلُوۡدُ الَّذِيۡنَ يَخۡشَوۡنَ رَبَّهُمۡ ۚ ثُمَّ تَلِيۡنُ جُلُوۡدُهُمۡ وَقُلُوۡبُهُمۡ اِلٰى ذِكۡرِ اللّٰهِ ؕ ذٰلِكَ هُدَى اللّٰهِ يَهۡدِىۡ بِهٖ مَنۡ يَّشَآءُ ؕ وَمَنۡ يُّضۡلِلِ اللّٰهُ فَمَا لَهٗ مِنۡ هَادٍ ﴿٢٣﴾

23. అల్లాహ్ సర్వశ్రేష్ఠమైన బోధనను ఒక గ్రంథ రూపంలో అవతరింపజేశాడు. దానిలో ఒకేరకమైన వాటిని (వచనాలను) మాటి మాటికీ ఎన్నోవిధాలుగా (విశదీక రించాడు).[17] తమ ప్రభువుకు భయపడేవారి శరీరాలు (చర్మాలు) దానితో (ఆ పఠనంతో) గజగజ వణకుతాయి. కాని తరువాత వారి చర్మాలు మరియు వారి హృదయాలు అల్లాహ్ ధ్యానం వలన మెత్తబడతాయి. ఇది అల్లాహ్ మార్గదర్శకత్వం. ఆయన దీనితో తాను కోరిన వారికి మార్గదర్శకత్వంచేస్తాడు. మరియు ఏ వ్యక్తిని అల్లాహ్ మార్గభ్రష్టత్వంలో వదలుతాడో అతనికి మార్గదర్శకుడు ఎవ్వడూ ఉండడూ.[18]

اَفَمَنۡ يَّتَّقِىۡ بِوَجۡهِهٖ سُوۡٓءَ الۡعَذَابِ يَوۡمَ الۡقِيٰمَةِ ؕ وَقِيۡلَ لِلظّٰلِمِيۡنَ ذُوۡقُوۡا مَا كُنۡتُمۡ تَكۡسِبُوۡنَ ﴿٢٤﴾

24. ఏమీ? పునరుత్థానదినపు కఠినమైన శిక్షను తనముఖంతో కాపాడుకోవలసినవాడు (స్వర్గంలో ప్రవేశించేవానితో సమానుడా)? మరియు (ఆ రోజు) దుర్మార్గులతో ఇలా అనబడుతుంది: "మీరు సంపాదించిన దానిని రుచిచూడండి."

كَذَّبَ الَّذِيۡنَ مِنۡ قَبۡلِهِمۡ فَاَتٰٮهُمُ الۡعَذَابُ مِنۡ حَيۡثُ لَا يَشۡعُرُوۡنَ ﴿٢٥﴾

25. వీరికి పూర్వమున్నవారు కూడా (అల్లాహ్ సందేశాలను) అబద్ధాలని తిరస్కరించారు, కాబట్టి వారు ఊహించలేని దిశనుండి వారిపై శిక్ష వచ్చిపడింది.

فَاَذَاقَهُمُ اللّٰهُ الۡخِزۡىَ فِى الۡحَيٰوةِ الدُّنۡيَا ۚ وَلَعَذَابُ الۡاٰخِرَةِ اَكۡبَرُ ۘ لَوۡ كَانُوۡا يَعۡلَمُوۡنَ ﴿٢٦﴾

26. ఈ విధంగా, అల్లాహ్ వారికి ఇహలోక జీవితంలో కూడా అవమానాన్ని రుచి చూపాడు.[19] మరియు వారి పరలోక శిక్ష దీని కంటే ఎంతో ఘోరమైనదిగా ఉంటుంది. వారు ఇది గ్రహిస్తే ఎంతబాగుండేది!

---

17. చూడండి, **4:82** మరియు **25:32**.
18. చూడండి, **14:4**.
19. చూడండి, **16:26**.

27. మరియు వాస్తవానికి మేము ఈ ఖుర్ఆన్‌లో ప్రజల కొరకు అనేకరకాల దృష్టాంతాలు పేర్కొన్నాము, బహుశా వారు గుణపాఠం నేర్చుకుంటారని;

وَلَقَدْ ضَرَبْنَا لِلنَّاسِ فِي هَٰذَا الْقُرْآنِ مِن كُلِّ مَثَلٍ لَّعَلَّهُمْ يَتَذَكَّرُونَ ﴿٢٧﴾

28. 'అరబ్బీభాషలో ఉన్న ఈ ఖుర్ఆన్‌ను,[20] ఏ విధమైన వక్రత లేకుండా అవతరింపజేశాము; బహుశా వారు దైవభీతి కలిగివుంటారని.

قُرْآنًا عَرَبِيًّا غَيْرَ ذِي عِوَجٍ لَّعَلَّهُمْ يَتَّقُونَ ﴿٢٨﴾

29. అల్లాహ్ ఒక దృష్టాంతం ఇస్తున్నాడు: ఒక మానవుడు (బానిస) పరస్పరం విరోధమున్న ఎంతోమంది యజమానులకు చెందినవాడు. మరొక మానవుడు (బానిస) పూర్తిగా ఒకేఒక్క యజమానికి చెందినవాడు. వారిద్దరి పరిస్థితి సమానంగా ఉంటుందా?[21] సర్వస్తోత్రాలకు అర్హుడు అల్లాహ్ మాత్రమే! కాని వారిలో చాలా మందికి ఇది తెలియదు.

ضَرَبَ اللَّهُ مَثَلًا رَّجُلًا فِيهِ شُرَكَاءُ مُتَشَاكِسُونَ وَرَجُلًا سَلَمًا لِّرَجُلٍ هَلْ يَسْتَوِيَانِ مَثَلًا ۚ الْحَمْدُ لِلَّهِ ۚ بَلْ أَكْثَرُهُمْ لَا يَعْلَمُونَ ﴿٢٩﴾

30. (ఓ ము'హమ్మద్!) నిశ్చయంగా, (ఒకరోజు) నీవు మరణిస్తావు. మరియు నిశ్చయంగా, వారు కూడా మరణిస్తారు.[22]

إِنَّكَ مَيِّتٌ وَإِنَّهُم مَّيِّتُونَ ﴿٣٠﴾

31. ఆ తరువాత నిశ్చయంగా, పునరుత్థాన దినమున మీరంతా మీ ప్రభువు సమక్షంలో మీ వివాదాలను విన్నవించు కుంటారు.

ثُمَّ إِنَّكُمْ يَوْمَ الْقِيَامَةِ عِندَ رَبِّكُمْ تَخْتَصِمُونَ ﴿٣١﴾

---

20. చూడండి, **12:2, 13:37, 14:4,** మరియు **41:44.**

21. ఇదే విధంగా ఎంతోమంది దైవాలను ఆరాధించేవాడు, ఒకే అల్లాహ్ (సు.తా.)ను ఆరాధించే వాడితో సమానుడుకాలేడు. బహుదైవారాధకుడు ఎల్లప్పుడు వారి కలహాలలో మునిగి ఉంటాడు.

22. చూడండి, **3:144** ఇతర మానవుల వలే దైవప్రవక్త('స'అస)కు కూడా మరణం వచ్చింది. పునరుత్థాన దినం వరకు అతను కూడా బర్'జఖ్‌లో ఉంటారు.